

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్ | నాగర్‌కర్నూల్ | జోగులాంబగద్వాల్ | నారాయణపేట | వనపర్తి

శనివారం 17 జనవరి 2026 | పేజీలు 8


# విజన్-2047 తో మహబూబ్‌నగర్ అభివృద్ధి

- నాల్గు హబ్‌లుగా చేసి మహానగరంగా మారుస్తాం
- నేడు సిఎంచే అభివృద్ధి పనులు ప్రారంభం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం అభివృద్ధి కోసం విజన్-2047తో ప్రణాళిక బద్ధంగా ముందుకేళ్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విద్యా, రవాణ, పారిశ్రామిక రంగాలలో నాల్గు హబ్‌లుగా ఏర్పాటు చేసి ఆ తరువాత మహానగరంగా మారుస్తాము అని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడూతు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ పర్యటన వివరాలను వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 1284 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభోత్సవాలు, శంకుస్థానలు చేస్తున్నట్లు తెలిపారు. జడ్చర్ల మండలం చిట్టిబోయిన్‌పల్లిలో 200 కోట్లతో ఏర్పాటు చేసే ఐఐఐటి కళాశాల శంకుస్థాపన, మహబూబ్‌నగర్‌లోని యంవియస్ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం కోసం 20 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం 603 కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు.



అదేవిధంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నూతనంగా నిర్మంచి తలపెట్టిన నర్సింగ్ కళాశాల కోసం 40 కోట్లు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంపై సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు విడుదల చేయడం వల్ల అభివృద్ధి శరవేగంగా జరిగేందుకు అవకాశం కల్గిందన్నారు. విజన్-2047 ప్లానింగ్‌తో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేస్తామన్నారు. భూత్పూర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ మున్సిపాల్టీలు అభివృద్ధి చెందుతే ఈ ప్రాంతం మహానగరంగా రూపుదిద్దుకుంటుంది అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో డిఫెన్స్, జడ్చర్ల ప్రాంతంలో సెజ్ అభివృద్ధి జరుగుతుంది అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం కూడా సకాలంలో పూర్తి చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

మిగతా 2లో

# కాంగ్రెస్ కొంప ముంచుతున్న కోవర్టు ఖల్‌నాయక్

- కోయిల్‌కొండ యంపిపి పీఠంపై కన్ను
- గిరిజన నేత నిర్వాకంపై కాంగ్రెస్‌లో అయోమయం
- విచారణ జరపాలంటు అధిష్టానానికి పిర్యాదు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ :** కోయిల్‌కొండ మండలంలో నాయకునిగా చలామణి అవుతున్న ఓ గిరిజన నాయకుడు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కోవర్టుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ అభ్యర్థిని గ్రామ పంచాయితి ఎన్నికల్లో గెలిపించాల్సింది పోయి తన స్వార్ధంకోసం బిఆర్‌యస్ అభ్యర్ధి గెలుపులో కీలకంగా వ్యవహరించడం వివాదాస్పదంగా మారింది. బిఆర్‌యస్ అభ్యర్ధి అయిన వింజమూరు గ్రామ సర్పంచ్ అభ్యర్ధి భర్త కుమ్మరి రాములుకు లోపాయి కారిగా, బహిరంగంగానే మద్దతు పలికి కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు. ఈ వ్యవహారంలో సదరు గ్రామానికి చెందిన గిరిజన నేత



తానే దగ్గరుండి ప్రత్యర్ధి నాయకులకు డబ్బులు ఇప్పించి మరి దుష్ప్రచారం చేసి కాంగ్రెస్ ఓటమికి కారకుడైయ్యాడు. ఇందుకు ఇతని స్వార్థం లేకపోలేదు. త్వరలో జరగబోయే యంపిపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల్లో పోటీ చేసి కాంగ్రెస్ బ్రాండ్‌ను వాడుకోవడనాకి ఎత్తుగడ వేసినట్లు సమాచారం. కోయిల్‌కొండ మండలం యంపిపి స్థానం గత ఎన్నికల నోటిఫికేషన్ సమయంలో ఎస్టీ జనరల్‌గా, అదేవిధంగా వింజమూరు యంపిటిసి స్థానం కూడా ఎస్టీ జనరల్‌గా మారడంతో ఆ పదవిపై అప్పట్లో కన్ను వేసారు. ప్రస్తుతం రిజర్వేషన్లు ఖరారు కాకపోవడం వల్ల పాత రిజర్వేషన్ ప్రకారమే ఎన్నికలు జరిగితే ఎంపిపి పదవిని దక్కించుకోవాలనే దురాశతో గిరిజన నాయకుడు కాంగ్రెస్‌లో ఉండి ఇటు బిఆర్‌యస్, మరోప్రక్క కాంగ్రెస్ నాయకులను బుట్టలో వేసుకొని తన స్వార్ధ అవసరాల కోసం సొంత పార్టీనే వెన్ను పోటు పొడిచిన సంఘటనలు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రామ పంచాయితి ఎన్నికల్లో ఈయన వ్యవహరించిన తీరు వివాదాస్పదం కావడంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఉనికికే ప్రమాదంగా మారినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కోవర్టుగా పనిచేస్తున్న ఈయనపై పూర్తిస్థాయి విచారణ జరిపి పార్టీని కాపాడలని పలువురు సీనియర్ నాయకులు అధిష్టానికి కోరారు.

మిగతా 2లో




## విజన్-2047 తో మహబూబ్‌నగర్ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

మహబూబ్‌నగర్ మున్సిపాలిటి ఏర్పడి 75 సంవత్సరాలు కావస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాల్టీని కార్పోరేషన్‌గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. గత టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో నాసిరకం పనులు జరిగి తాగునీటి పైపులైన్ వ్యవస్థ దెబ్బతిన్నది అని లీకేజిల కారణంగా ప్రజలు అవస్తలు బడ్డారు అన్నారు. 25 సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాశ్వత తాగునీటి కొరకు చర్యలు తీసుకుంటున్నాము.

### సిఎం సభను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్‌లో నేడు జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులు, సియం సభను విజయవంతం చేయాలని కోకారు.

## కాంగ్రెస్ కొంప ముంచుతున్న కోవర్టు ఖల్‌నాయక్

(మొదటిపేజీ తరువాయి)

అయితే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ నుండి బిఆర్‌యస్‌లోకి వెళ్ళేందు ప్రయత్నించిన గిరిజన నేత కొంతమంది బుజ్జగించడంవల్ల కాంగ్రెస్‌లోనే నుండి వెన్నుపోటు రాజకీయాలకు ఆజ్యం పోయడంవల్ల అప్పుడున్న వాతావరణం కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండడంతో పాటు శివకుమార్‌రెడ్డి స్వయంగా బుజ్జగించడంతో తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. గత 10 సంవత్సరాలుగా బిఆర్‌యస్ పార్టీ నాయకులతో అంటకాగుతు వింజమూరు గ్రామంలో 90 శాతం కాంగ్రెస్ నాయకులను ప్రబోలాకు గురిచేస్తూ బిఆర్‌యస్ వైపు తిప్పేందుకు కుట్ర పన్నినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ ఊపు ఉన్నప్పటికి గత అసెంబ్లీ ఎన్నికల్లో కోయిల్‌కొండ మండలంలో మెజార్టీ రాగా వింజమూరు గ్రామంలో మాత్రం బిఆర్‌యస్‌కు భారీ మేజార్టీ రావడం వెనుక కోవర్టు వ్యవస్థ నడిపించిన గిరిజన నేతనే అంటు కాంగ్రెస్ నాయకులుల విమర్శిస్తున్నారు. ఇప్పటికైన వింజమూరు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించిన కోవర్టులపై విచారణ జరిపి పార్టీ నుండి బహిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం ఫర్నికా రెడ్డి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కుంభం శివకుమార్‌రెడ్డిలు జోక్యం చేసుకొని కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయాలి అని కోరుతున్నారు.

**కాంగ్రెస్‌లో చేరే ప్రసక్తేలేదు :**
**వింజమూరు సర్పంచ్ భర్త కుమ్మరి రాములు**

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిఆర్‌యస్ తరుపున పోటీచేసి గెలిచిన వింజమూరు సర్పంచ్ మణెమ్మ భర్త కుమ్మరి రాములు సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రసక్తేలేదు అని స్పష్టం చేశారు. జిపి ఎన్నికల్లో మండంలో, గ్రామంలో కాంగ్రెస్ నాయకులే వాల్ల అవసరం కోసం తనదగ్గరకు వచ్చి మద్దతు పలికారు అని పేర్కొన్నారు. తాను ఎవ్వరికి కూడా ఫోన్ చేయలేదు అని, కాంగ్రెస్‌లో చేరుతాను అని ఎన్నడు కూడా చెప్పలేదు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున తాను జిపి ఎన్నికల సమయంలో ఇండిపెండెంట్‌గా చెప్పుకుంటూ ఆ పార్టీ నేతల మద్దతు పొందాను అన్నారు. అంతే తప్ప తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతా అని ఎవ్వరికి ఎప్పుడు చెప్పలేదు అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లోనే ఊపిరి ఉన్నంతవరకు కొనసాగుతా.. మల్లాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీశైలం



**కోయిలకొండ సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీలోనే ఊపిరి ఉన్నంతవరకు నిరంతరం కొనసాగుతానని మల్లాపూర్ సర్పంచ్ శ్రీశైలం అన్నారు. మండల కేంద్రమైన కోయిల్ కొండా విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి సర్పంచ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉండి పార్టీ ఉండి సర్పంచ్ గా గెలవడం జరిగిందని తెలిపారు . గ్రామానికి చెందిన కొందరు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమక్షంలో బలవంతంగా కడువా కప్పడం జరిగిందన్నారు. నేను ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలో కోన సాగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్. ఉప సర్పంచ్ తిరుపతయ్య గౌడ్. సీనియర్ నాయకులు పిట్ల శేఖర్. రామస్వామి. సత్యనారాయణ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి శ్రీరామచంద్రుడు లాంటివాడు..

- ఆయన సన్నిహితునిగా వెంకన్న వ్యక్తిత్వం నాకు తెలుసు
- వెంకన్నపై వచ్చిన ఆరోపణలు చూసి బాధ కలిగింది
- విచారణ కమిటీ తో వాస్తవాలు వెలుగులోకి వస్తాయి
- రూ.400 కోట్లతో జడ్చర్ల ట్రిపుల్ ఐటీ భవనాల నిర్మాణం
- భవన నిర్మాణాలకు శనివారం చిట్టబోయినపల్లి వద్ద సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం
- సీఎం కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు, పార్టీ శ్రేణులు తరలి రావాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పిలుపు



**జడ్చర్ల, సూర్య న్యూస్:** రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శ్రీరామచంద్రుడు లాంటి నిష్కళంక నాయకుడని అలాంటి వ్యక్తిపై అభాండాలు మోపుతూ దుష్ప్రచారం చేయడం బాధాకరమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. కోమటిరెడ్డి పై చేసిన ఆరోపణలను నిగ్గుతేల్చడానికి వేసిన విచారణ కమిటీలో అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు. జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లి వద్ద 17 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్చర్ల ట్రిపుల్ ఐటీకి శంఖుస్థాపన చేయనున్న నేపథ్యంలో సీఎం రాక కోసం జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి వాకిటి శ్రీహరి, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి శుక్రవారం అనిరుధ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగానే మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, కోమటిరెడ్డి పై వచ్చిన ఆరోపణలు చూసి తాను ఎంతగానో బాధపడ్డానని చెప్పారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్ లాంటి వారని, నీతి నిజాయితీలకు ప్రతీక అని అభిప్రాయపడ్డారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా త్యాగం చేసిన చరిత్ర ఆయనిదని తెలిపారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉండే తనకు ఆయన వ్యక్తిత్వం ఏమిటో కూడా బాగా తెలుసు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంటకరెడ్డిని శ్రీరామచంద్రుడు అని అభిప్రాయపడ్డారు. కోమటిరెడ్డిపై ఆరోపణలు చేసిన మీడియా ఛానల్ కూడా తనకు తెలుసునని ఆ ఛానల్ లో అలాంటి కథనం ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలపై వేసిన సిట్ తన విచారణలో వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తుందని అనిరుధ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు.

రూ. 400 కోట్లతో ట్రిపుల్ ఐటీ నిర్మాణం: కాగా జడ్చర్ల మండల పరిధిలోని చిట్టబోయినపల్లి సమీపంలో రూ. 400 కోట్లతో ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణం జరగనుందని ఎమ్మెల్యే తెలిపారు. ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణాలకు శనివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేస్తారని చెప్పారు. ఈ ట్రిపుల్ ఐటీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు కాకుండా దక్షిణ తెలంగాణ ప్రాంతమంతటికీ వరప్రదానమని అభిప్రాయపడ్డారు. గడతంలో దివంగత నేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి గతంలో జైలు నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలంలోనే ఇప్పుడు ట్రిపుల్ ఐటీ రూపుదిద్దుకోనుందని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఈ ప్రాంతానికి ఇచ్చిన వరాలలో ట్రిపుల్ ఐటీ కూడా ఒకటని చెప్పారు. జడ్చర్ల ప్రాంతానికి ట్రిపుల్ ఐటీని మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలందరి తరుపున అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. చిట్టబోయినపల్లి వద్ద శనివారం జరగనున్న జడ్చర్ల ట్రిపుల్ ఐటీ శంఖుస్థాపన, మహబూబ్ నగర్ ఎంవీఎస్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగసభల్లో కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

### - ఏర్పాట్లను పర్యవేక్షించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



**సూర్య న్యూస్:** నేడు మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పశు సంవర్ధక,పాడి అభివృద్ధి,మత్స్య, క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, శాసన సభ్యులతో కలిసి యం.వి.ఎస్. కళాశాల మైదానం లో బహిరంగ సభ ఏర్పాట్లు, చిట్టి బోయినపల్లి వద్ద గల సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల వద్ద ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. మహబూబ్ నగర్ జిల్లాలో దాదాపు 1200 కోట్ల విలువగల వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. మన నల్లమల బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు, రవాణా, సాగునీరు, తాగునీరు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, రహదారులు, భవనాల రంగాల్లో భారీగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. జడ్చర్ల సమీపంలోని చిట్టబోయినపల్లి వద్ద రూ. 200 కోట్ల నిధులతో ఏర్పాటు కానున్న ఐఐఐటీ కళాశాల భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు ప్రజల ఎన్నో సంవత్సరాల ఆకాంక్ష నెరవేరబోతుందని తెలిపారు. ఐ ఐ ఐ టి బాసర నమూనాలో అత్యాధునిక వసతులతో 31 ఎకరాల



స్థలంలో రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక సాంకేతిక కళాశాల నిర్మించబోతుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి ఇక్కడి నుంచి అయిన 60-70 కిలోమీటర్ల దూరంలో విద్యార్థులకు అందరికీ అందుబాటులో ఉండేవిధంగా చిట్టిబోయన్ పల్లి వద్ద జాతీయ రహదారి పక్కనే ఐ ఐ ఐ టి కళాశాల నిర్మించబోతున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ గురించి రూ. 603 కోట్ల నిధులు, పాలమూరుకు శాస్వత మంచినీటి సరఫరా పరిష్కారానికి రూ. 220 కోట్లు, యం.వి.ఎస్. కళాశాల అదనపు భవనానికి రూ. 20 కోట్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తదితర అభివృద్ధి పనులకు యం.వి.ఎస్. కళాశాల మైదానంలో శంఖుస్థాపన చేయనున్నట్లు తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా జరుగుతున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్డీఓ ఈ. నవీన్, జిల్లా అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉత్తేజం కలిగిస్తుంది ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి

**చిన్నచింతకుంట. సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతంలోనీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని శుక్రవారం రాజు స్మారకార్థంగా గ్రామంలో నిర్వహించిన గ్రామ స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్న చింతకుంట ఎస్.ఐ. కృష్ణ ఓబుల్ రెడ్డి హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఆయన హాజరుతో కార్యక్రమం మరింత శోభాయమానంగా మారింది. యువత చెడు మార్గాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గ్రామంలో ఇలాంటి క్రీడలు నిర్వహించడం సంతోషకరమన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం ఉత్తేజం శరీర దృఢత్వానికి దూదపడతాయన్నారు. వారి మిత్రబృందం వారి స్నేహితుడు జ్ఞాపకార్థంగా ఇలా నిర్వహించడం అభినందించడం అన్నారు. రానున్న రోజుల్లో వారి స్నేహితులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరారు. రాజు కుటుంబ సభ్యులు తమ సాన్నిధ్యంతో కార్యక్రమానికి ప్రత్యేకతను



చేకూర్చగా, గ్రామ సర్పంచ్ టి.శివ కుమార్ ఉపసర్పంచ్ నిరటి నరసింహ రెడ్డి , వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్ కోట రాములు , సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకులు వెంకటన్న గారు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. అలాగే గ్లోబల్ స్కూల్ కారస్పాండెంట్ జైపాల్ రెడ్డి , డైరెక్టర్లు నవీన్ బాలు కార్యక్రమానికి హాజరై తమ మద్దతును తెలియజేశారు. గ్రామ యువతతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ క్రీడా పోటీలు గ్రామంలో క్రీడా స్ఫూర్తిని మరింతగా పెంపొందించాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మిత్రబృందం జైపాల్ రెడ్డి, గణేష్, రాజ్ కుమార్,శివాజీ, రియాజ్, సి రవి, గోపాల్ నాయకు, శ్రీశైలం, ఖదీర్, మధు, రవి నాయక్‌లకు, ఎండి అక్బర్ గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను వనపర్తి ఎమ్మెల్యే.మేఘా రెడ్డి జిల్లా కేంద్రంలోని తన నివాస గృహంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పత్రికలు నాల్గవ స్థంభమని, ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నాను. ప్రజల గొంతుకగా నిలుస్తూ.. సమాజంలో అవగాహన కల్పించడంలో సూర్య పత్రిక చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.ప్రతి ఇంటికి ఉపయోగపడేలా, విలువలతో నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించిన విధానాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సూర్య దీనపత్రిక ప్రతినిధి. లక్ష్మణ్,జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు అంబటి స్వామి, ఎమ్మెల్యే పీఆర్‌ఓ.గోపాల్, జర్నలిస్టులు రవి, సుజిత్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే యువకులకు ఆరోగ్యం - ఎస్సై తిరుపాజీ



**కోయిలకొండ సూర్య న్యూస్ :** సమాజంలో యువకులకు క్రీడలతోనే ఆరోగ్యంగా మానసిక ఉల్లాసంగా ఉంటారని ఎస్సై తిరుపాజి తెలిపారు. శుక్రవారం కోయిలకొండలో గత రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను లో ఫైనల్లో కోయిలకొండ టీం సేవాలాల్ టీంలు బరిలో దిగి మ్యాచ్ను ప్రారంభించాయి. ఈ టోర్నమెంటులో గం గ్యా నాయక్ తాండకు చెందిన సేవాలాల్ టీం ఘనవిజయం సాధించడం జరిగింది . ప్రధమ బహుమతి 30 వేల రూపాయలను దక్కించుకున్నారు. కోయిలకొండ టీముకు 20వేల రూపాయలను పెరికి వీడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి సొంతంగా ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాజి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి. బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విక్రమ్ తేజ గౌడ్. ఉప సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు యాదవ్ కుమార్. గౌస్. పిట్ల శేఖర్. రవి నాయక్ .రామస్వామి. ఆనందు. నిర్వాహకులు. కార్తీక్. శేఖర్ .రైమాన్.అడ్డు. పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పట్టణం 3వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఫిరోజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.మాజీ కౌన్సిలర్ సమద్ ద్వారా సమాచారం తెలుసుకున్న మాజి మంత్రి.నిరంజన్ రెడ్డి సుధా నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్న ఫిరోజును పరామర్శించారు.తనకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల అశోక్,సయ్యద్ అరీఫ్ పాషా తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు కోట మైసమ్మకు బోనాల సమర్పణ కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా వైభవంగా సాగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటా మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామస్తులతో సరదాగా గడిపారు కోలాటాలు మహిళలు బొడ్డెమ్మలు వేశారు గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మెడికల్ రాజు జైపాల్ రెడ్డి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి తదితరులున్నారు.

## నాగపూర్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు, విజేతలకు బహుమతుల ప్రధానం.



**రేవల్లి సూర్య న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నాగపూర్ గ్రామం లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నాగపూర్ గ్రామ హైస్కూల్లో మహిళమానులకు పోటీ నిర్వాహకుడు కర్ణిక శ్రీశైలం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.పోటీల్లో గ్రామానికి చెందిన మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో అలరించారు.వీరికి ఒక సెలక్షన్ కమిటీ ద్వారా ప్రథమ, ద్వితీయ, తృతీయ, మరియు చతుర్థి బహుమతులను ఎంపిక చేయడం జరిగింది . పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు దాతల సహకారంతో ప్రథమ బహుమతి 5,000 రూపాయలు బేని అనూహ్య, కవితలకు పరిపూర్ణాచారి అందజేశారు. ద్వితీయ బహుమతిగా 3,000 రూపాయలు యాలాల శివజ్యోతి, వాసవిలకు దొడ్డి నవీన్ కుమారు అందజేశారు. తృతీయ బహుమతిగా 2,000 రూపాయలు శివాణికి జగతి రెడ్డి ఇవ్వడం జరిగింది. నాల్గవ బహుమతి కి 1,500 రూపాయలు నగదు రూపంలో కర్ణిక చంద్రకళ, పుష్పలతలకు శ్యాంసుంధర్ చారి అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు మాచర్ల సరిత అందించడం జరిగింది. ముఖ్యఅతిథిగా శానాయిపల్లి గ్రామ సర్పంచ్ మేకల కృష్ణయ్య గారు, నాగపూర్ గ్రామ సర్పంచ్ లోడే అంజలమ్మ , ఉప సర్పంచ్ నడిమింటి అశ్విని , ఉమ్మడి మండలం మాజీ సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచర్ల అజేయ్ గౌడ్, న్యాయ నిర్ణేతలుగా దూ రెడ్డి ప్రతాపరెడ్డి, మల్లపల్లి ప్రభావతి, కొత్త వంశజ తదితరులు పాల్గొని బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళలను ప్రోత్సహించారు.

## పండుగ సాక్షిగా దశల వారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టుతాము,గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు వ్యతిరేక సంఘం



**రేవల్లి (ఏదుల) సూర్య న్యూస్ :** గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు వ్యతిరేక దీక్ష ఉద్యమం రోజు రోజుకు ఉధృతం చేస్తున్నారు, ఈ రిజర్వాయర్ ప్రాజెక్టు వ్యతిరేక దీక్ష 17వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి పండుగ తీపి వంటకంతో వంట వార్పు చేసి, వారంతా నిరసన శిబిరం దగ్గర సామూహిక భోజనాలు చేసి నిరసన తెలిపారు.సంక్రాతి పండుగ సాక్షిగా దశల వారీ ఉద్యమానికి శ్రీకారం చేపట్టం అని రాబోయే రోజుల్లో ఇంకా ఉధృతం చేస్తామ్మన్నారు. 18 వ రోజు చేపల పులుసు తో నిరసన తెలయ జేయడం జరిగింది. దీనితో ఐనా ప్రభుత్వ రిజర్వాయర్ ను వెనకకి తీసుకోవాలి,లేదంటే రోజు రోజుకీ ధర్నా రూపాని మార్చుకొని, భారీ ఎత్తున రోడ్డుపైన నిరసన కార్యక్రమాన్ని తీసుకొని రోడ్ల పై శాంతి యుత ధర్నా చేస్తాం.ఊరు కోసం ఊరు ప్రజల కోసం ఏమి చేయడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో రావాలి అఖిల పక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాకు అందిరి మద్దతు తోడై. ప్రభుత్వం పై మరో పోరాటానికి సిద్ధమన్నారు.ఎవరో కొందరు విషయం పరిజ్ఞానం లేకనో, స్వంత లాభం కోసమో తప్పుడు సమాచారాన్ని గ్రామాల ప్రజలకు అందిస్తూ ,ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారు. ప్రభుత్వం దిగివచ్చి ఈ ప్రాజెక్టును ఆపే వరకు నిరసన దీక్ష కొనసాగితుందని నిరసన కారులు తెలిపారు. ప్రజల కోసం ఏర్పడిన ప్రభుత్వాలు, ప్రజల కు వ్యతిరేకంగా ఏపని చేసిన, ప్రజలు ప్రభుత్వం పై తిరుగుబాటు చేసే అధికారం ఉంటుంది. ప్రజలకు మద్దతు లేని ప్రభుత్వం ఏ పని చేసిన దాని ఆపేయాలని ప్రజలకు అడిగే హక్కు ఉంటుంది, కాబట్టి మనమందరం కలిసి ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేస్తే, రిజర్వాయర్ ఆగిపోయే అవకాశం ఉన్నదాని గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిలపక్ష పోరాట సమితి సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు దోడ్ల రాములు, రమేష్, అఖిల పక్ష నాయకులు తాలరీ కుర్మయ్య, అద్దం కుర్మయ్య,జి మహేష్, కృష్ణ, సుబ్బిరెడ్డి,బుడ్డయ్య,దగ్గులు రాములు, స్టార్ కుర్మయ్య,వంగ భాస్కర్ రెడ్డి, దొడ్ల నాగరాజు, దొడ్ల మహేష్,గువల చంద్రయ్య,నక్క శేషయ్య, కుమార్,జి రాములు, లక్ష్మయ్య, మహమూద్,నక్కశేషయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల్లో విద్యా సంవత్సరానికి ప్రవేశాలు

### - పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.ఇందుకు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్లో తన చాంబర్లో ఆవిష్కరించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గల రెండు బాలుర పాఠశాలలు, ఒక బాలికల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలు అన్ని వర్గాలకు మరియు 6వ 7వ 8వ తరగతులు మైనార్టీ వర్గాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలకు సంబంధించి టీ.జీ.ఎం.ఆర్.జేసి-గర్ల్స్ వనపర్తి (ఎంపీసీ,బైపీసీ), టీ.జీ.ఎం.ఆర్.జే సి బాయ్స్ వనపర్తి(ఎంపీసీ,బైపీసీ), టీ.జీ.ఎం.ఆర్.జేసి-దేవరకద్ర కొత్తకోట (ఎం.ఈ.సీ,సీ.ఈ.సీ), ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశలకు ప్రీ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ : tgmreistelangana.cgg.gov.in ద్వారా లేదా పాఠశాల, కళాశాలలలో సంప్రదించగలరని సూచించారు.ఇందులో పాల్గొన్న జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జలుద్దీన్, ప్రిన్సిపాల్ సౌమ్య, హవీలరాని, ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడిలో ఎడ్లబండ్ల సందడి రాజకీయాలు పక్కన పెట్టి ఏకమైన పల్లె



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలు అంబురాన్ అంటాయి. రాజకీయ జెండాలు ప్రసంగాలు పక్కనపెట్టి రైతే రాజుగా సాంప్రదాయమే వేదికగా సాగిన ఎడ్లబండ్ల అలంకరణ పోటీలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినప్పటికీ పార్టీలకతీతంగా ప్రజల భాగస్వామ్యం ఈ వేడుకకు అసలైన నిండుదనాన్ని ఇచ్చింది. సాంప్రదాయం గెలిచింది ఈ పోటీల్లో మొత్తం 14 మంది రైతులు తమ ఎడ్ల బండ్లను రంగురంగుల పూలతో సాంప్రదాయ బద్ధంగా ముస్తాబు చేసి పాల్గొన్నారు కేవలం గెలుపు కోసం కాకుండా పల్లె సంస్కృతిని సాటి చెప్పేందుకు రైతులు పోటీ పడటం విశేషం పోటీలో ప్రతిభ కనబరిచిన రైతులకు నగదు బహుమతులు అందజేశారు ప్రథమ బహుమతి 5000 గొల్ల ఈదన్నకి మాజీ జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి ద్వితీయ బహుమతి 3000 గొల్ల పరమేశ్వరికి ఆత్మకూరు హరికుమార్ రెడ్డి తృతీయ బహుమతి 2000 గొల్ల మొగులయ్య కి పోలీస్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పల్లె పండుగను విజయవంతం చేశారు.

## భక్తులకు అన్నదానం చేయడంలో సంతృప్తి : ఉపసర్పంచ్ ఎల్లాల సత్యమ్మ



**కోడేరు, సూర్య న్యూస్:** ప్రతి సంవత్సరం భక్తులు పెద్దగట్టు రామలింగేశ్వర స్వామి దగ్గరకు తండోపతండలుగా తరలివస్తుంటారు. అట్టి భక్తులకు అన్నదానం చేయడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందని కొండ్రావుపల్లి ఉపసర్పంచ్ ఎల్లాల సత్యమ్మ అన్నారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా పెద్దగట్టు దగ్గర ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్లాల సత్యమ్మ స్వయంగా పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం పెద్దగట్టు దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఇట్టి అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరిస్తే మరింత ఎక్కువ మంది భక్తులకు అన్నదానం చేసే అవకాశం కలుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సోమ మల్లయ్య, రాకేష్ శెట్టి, ఆంజనేయులు, రమేష్ గౌడ్, కృష్ణ, అశోక్ ,కేశవులు, సోమ శివ కుమార్, వినోద్, కార్తీక్, కొమ్మ బాలపీర్, జక్కుల ఆంజనేయులు, రాజేందర్ గౌడ్, జక్కుల సునీల్, రామకృష్ణ గౌడ్, చెవ్వ శివ, జక్కుల బన్నీ, చందు, సుశాంత్, భరత్, శివ, శంకర్, పుట్ట రామ్, లోకస్వామి, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి పూజోత్స వంలో పాల్గొన్న సర్పంచ్



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఎత్తం గ్రామం సమీపంలో గల రామలింగేశ్వర స్వామి దగ్గర జరిగిన పూజోత్సవ కార్యక్రమంలో ఎత్తం సర్పంచ్ బోలమోని లక్ష్మి ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున తెలంగాణలోని పలు జిల్లాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారని వారు అన్నారు. అట్టి భక్తులు రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామి ఉత్సవాలకు వచ్చిన పలువురు భక్తులు అభయాంజనేయ స్వామి ఆలయం దగ్గర ఎత్తం సర్పంచ్ బొలమోని లక్ష్మి ధర్మరాజును శాలువాలతో సన్మానించారు. ప్రతి సంవత్సరం జరిగే రామలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొంటున్న భక్తజనానికి సర్పంచ్ బోలమోని లక్ష్మి ధర్మరాజు భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీఅమరేశ్వర దేవస్థాన ప్రభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలోని శ్రీ అమరేశ్వర దేవస్థానం వారి ఆధ్వర్యంలో ప్రభ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అమ్రాబాద్ శ్రీ అమరేశ్వర దేవస్థానం యందు ప్రభ కార్యక్రమంను ఇంత పెద్ద ఎత్తున పాల్గొనడం చాలా సంతోషకరమని,సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పల్లెటూర్లలో అంతరించిపోతున్న కళలను సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా పురస్కరించుకొని అమరేశ్వర దేవస్థానం యందు భక్తి పరవాళ్ళతో కూడిన కళజాతను ఈ ప్రభా కార్యక్రమంలో ప్రదర్శించడము సంతోషకరమైన విషయం అని అన్నారు.రానున్న రోజుల్లో ప్రతి పండగలకు ఈ విధంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని అంతరించిపోతున్న కళలను ఎమ్మెల్యే గారు ప్రజలకు గుర్తు చేయడం జరిగిందని,ప్రత్యేకించి నా సొంత మండలమైన అమ్రాబాద్ మండల కేంద్రాన్ని ప్రత్యేక కళాజాతకు పుట్టినిల్లుగా ఉండడం చాలా సంతోషకరమైన విషయమని, తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లాలకు వెళ్లిన అమ్రాబాద్ నల్లమల్ల కళాకారులు అంటే ఒక ప్రత్యేకమైన స్థానం ఉంటుందని,ప్రత్యేకంగా శ్రీ అమరేశ్వర దేవస్థానాన్ని వివిధ రకాలుగా దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవస్థానం పాలకమండలి సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్సంపల్లిలో ముగ్గుల పోటీలు



**ఊర్కొండ, సూర్య న్యూస్:** మండలంలోని నర్సంపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని సర్పంచ్ శైలజ శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామస్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువతులు, మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను స్థానిక సర్పంచ్ శైలజ శ్రీశైలం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు గోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మరికల్‌లో మండల స్థాయికబడ్డీ పోటీలు.



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని మరికల్ గ్రామంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొల్లె ఈశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కాకం రమేష్ హాజరై, గెలుపొందిన జట్లకు షీల్డులు, మెమొంటో తో పాటు నగదు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించడం శుభపరిణామమని, విద్యార్థులు, యువకులు చదువుతో పాటు ఆటలను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. క్రీడాకారులు మానసికంగా దృఢంగా ఉంటారని, చదువులోనూ రాణిస్తారని తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో సాతాపూర్, చిన్నకొత్తపల్లి, చంద్రకల్ తదితర గ్రామాల జట్లు పాల్గొని హోరాహోరీగా పోటీ పడ్డాయి. ఫైనల్ పోటీలో సాతాపూర్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రూ.10,000 నగదు బహుమతి గెలుచుకోగా, రెండో స్థానంలో చిన్నకొత్తపల్లి జట్టు రూ.5,000, మూడో స్థానంలో చంద్రకల్ జట్టు రూ.2,500 నగదు బహుమతులు పొందాయి. టోర్నమెంట్ నిర్వహణకు కొల్లె ఈశ్వర్ రూ.20,000, గ్రామ సర్పంచ్ కాకం రమేష్ రూ.15,000 విరాళంగా అందించగా, గ్రామ రైతు సోదరులు, నాయకులు కూడా ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఎండీ సలీం, వివిధ గ్రామాల క్రీడాకారులు, మరికల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, యువత, గ్రామ ప్రజలు, రైతు సోదరులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.

# అన్ని రంగాలలో ఆత్మకూరు ను అభివృద్ధి చేస్తాం

**- రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అవుతుంది**

**- వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**





**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పశు సంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిట శ్రీహరి అన్నారు గురువారం సాయంత్రం నుండి రాత్రి వరకు ఆత్మకూరు మున్సిపాలిటీలో వివిధ వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీ మొదలగు పనుల గురించి పది వార్డులలో శంకుస్థాపన చేశారు .అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు.

ఐదో వార్డులో అభివృద్ధి చేయాలని కోరిన కాలనీవాసులు

పట్టణంలోని ఐదవ వార్డు అంబేద్కర్ నగర్లో కాలనీవాసులు పలు సమస్యలు ప్రస్తావించారు అందుకు స్పందించడం మంత్రి ఈ వార్డులో గతంలో ఎవరు పట్టించుకోవడంలేదని ఇటీవల సిసి రోడ్డుకు మరియు 10 లక్షల రూపాయలు పాఠశాల అభివృద్ధికి మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు ఆత్మకూరు పట్టణానికి 300 ఇండ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే కొత్త వార్డు కౌన్సిలర్ ను ఏర్పాటు చేస్తామని వారి ద్వారా పనులు చేయించుకోవాలని సూచించారు.

**బీసీ కాలనీలో కాలనీవాసుల లొల్లి :** ఆత్మకూరు పట్టణం బీసీ కాలనీలో నీటి వసతి లేకపోవడంతో ,తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఇదివరకు గతంలో ఎంతో మంది నాయకులకు చెప్పిన సమస్య పరిష్కరించలేదని కాలనీవాసులు ఆక్రోషం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల నుండి ముఖ్యంగా నీరు రావడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. స్పందించడం మంత్రి తప్పకుండా మీరు ఏర్పాటు వచ్చే ఏర్పాటు చేస్తామని లేదా చిన్న నీటి ట్యాంక్ ఏర్పాటు చేసిన నీటిని సరఫరా చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**మునిసిపాలిటీని దోచుకు తిన్నారు. : మార్కెట్ కమిటీ చైర్మన్**

ఆత్మకూరు మున్సిపాలిటీని ఇదివరకు పరిపాలించిన వారు దోచుకు తిన్నారా అని ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆక్రోషం వ్యక్తపరిచారు. బాలకృష్ణపూర్ దగ్గర మిషన్ భగీరథ పేరుతో ఆత్మకు నీరు వచ్చే విధంగా నిమిత్తం 10 కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలో రోడ్డుపై ఏర్పాటు చేసిన కరెంటు స్తంభాలు 25వేల రూపాయలకు వచ్చే స్తంభాన్ని 2,50,000 నిధులు కాజేసినట్లు ఆయన ఆరోపించారు. అదేవిధంగా మున్సిపాలిటీలో హరితహారం కింద పనికిరాని చెట్లు పెట్టి ఐదు కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు. మైనార్టీలకు కబ్రాస్తాను స్థలాన్ని హద్దులు ఏర్పాటు చేసి లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు అదేవిధంగా పట్టణంలో ఉన్న బస్టాండ్ పోలీస్ స్టేషన్ పట్టణ సమీపంలోకి తరలించి పట్టణ సమీపంలో గల డిగ్రీ కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున వాటిని పట్టణంలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఆత్మకూరుకు నీరు కొరత తీర్చేందుకు బాలకృష్ణపూర్ దగ్గర గల లక్ష లీటర్ల సంపును నిరుపయోగంగా ఉంది దాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చి ఆత్మకూర్పు మంచినీరు అందించాలని సూచించారు.

**ఆత్మకూరు అభివృద్ధి ప్రధాన ధ్యేయం : మంత్రి వాకిటి శ్రీహరి**

ఆత్మకూరు అభివృద్ధి ప్రధాన ధ్యేయం గా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూర్ సభలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కీలక ప్రకటనలు చేశారు.అన్ని రంగాలలో ఆత్మకూర్ అభివృద్ధిని వేగవంతం చేస్తాను" అని మంత్రి స్పష్టం చేశారు.ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులలో రూ.15 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఆత్మకూర్ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేస్తున్నానని మంత్రి వెల్లడించారు.ప్రధాన మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే రూ.185 కోట్ల వ్యయంతో జూరాల కృష్ణా నదిపై గద్వాలకు వెళ్లే రహదారి నిర్మాణ పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.ఆత్మకూరులో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు చేపడుతున్నామని, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. కొత్తకోట -- మదనపురం ఆత్మకూరు మార్గంగా మంత్రాలయం, ఎమ్మిగనూరు వరకు ఫోర్ లైన్స్ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు పూర్తయ్యాయని తెలిపారు.ఈ జాతీయ రహదారి ప్రతిపాదనలకు ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు.పరిపాలనా , భవిష్యత్ అభివృద్ధి లో భాగంగా రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు జరిగితే, అందులో కచ్చితంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా పిజెపి ఆక్రమిత భూమిలో రూ.5 కోట్ల వ్యయంతో ఆత్మకూర్ నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.పట్టణంలోని పిజెపి ఆక్రమిత భూమిలో రూ.5 కోట్ల రూపాయల వ్యయంతో టౌన్ హాల్ నిర్మాణం చేపట్టనున్నామని హామీ ఇచ్చారు.ఆధ్యాత్మిక, సామాజిక అభివృద్ధి లో భాగంగా ఆత్మకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో గోశాల ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు.ముస్లిం మైనారిటీ వర్గాలకు స్మశానవాటిక స్థలం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు.పట్టణ సౌకర్యాల విస్తరణ పట్టణ వాణిజ్యాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ప్రస్తుత బస్టాండ్ పరిసర ప్రాంతంలో కూరగాయల మార్కెట్, ఆసుపత్రి ప్రాంతంలో మటన్ మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఆత్మకూర్ శ్రీ పరమేశ్వర స్వామి చెరువు కట్టను పూర్తిస్థాయిలో విస్తరించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. అలాగే శ్రీ పరమేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే రహదారి నిర్మాణం డబల్ రోడ్డు కూడా చేపడతామని వెల్లడించారు. **సూర్య దినపత్రిక ఆవిష్కరణ :** పట్టణంలో ఇందిరా నగర్ లో శంకుస్థాపన కార్యక్రమాల అనంతరం సూర్య దినపత్రికను ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే పత్రికలను పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో సూర్య పత్రిక వెలుగు నింపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, కాంగ్రెస్ నాయకులు నల్లగొండ శీను వాసులు, పరమేశ్వర్, తులసి రాజు యాదవ్, మొగిలి గంగాధర్ గౌడ్, బంగారు భాస్కర్ ,వివిధ గ్రామ నూతన సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాతాపూర్‌లో సంక్రాంతి సంబరాల పేరుతో రాజకీయ ఉద్రిక్తతలు

**- మహిళా ఉపసర్పంచ్ సంచలన ఆరోపణలు.**



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాల నిర్వహణ సందర్భంగా రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. గ్రామంలో తాను ఒక దళిత మహిళగా ఉపసర్పంచ్‌గా ఉండటాన్ని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు, వారి అనుచరులు అడుగడుగునా తనను అడ్డుకుంటూ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ కడ్తాల బాలేశ్వరమ్మ తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ వర్గం గ్రామంలో అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రతి పండుగను గ్రామ ప్రజలంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ సంవత్సరం కూడా గ్రామ పంచాయతీ వద్ద సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తే, దాన్ని ఓర్వలేక కొందరు బిఆర్ఎస్ నాయకులు కావాలనే అడ్డపడుతున్నారని ఆరోపించారు. తాను దళిత బిడ్డగా ఉపసర్పంచ్ పదవిలో ఉండటం వారికి నచ్చక, తనను పదవిలో నుంచి తొలగించాలనే దురుద్దేశంతో ప్రతి కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో బిఆర్ఎస్ వర్గీయులు గ్రామ బస్టాండ్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని ముందుగానే గ్రామంలో ప్రచారం చేశారని, డప్పులతో సాటింపు వేయించి ప్రజలకు సమాచారం ఇచ్చారని తెలిపారు. అయితే మరుసటి రోజు ఉదయం కావాలనే గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాట్లు చేస్తున్న తమను అడ్డుకొని, పండుగ వాతావరణాన్ని చెడగొట్టారని ఆరోపించారు. తప్పుడు ప్రచారాలతో వాట్సాప్ గ్రూపుల్లో తమవర్గంపై దాడి జరిగిందని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.నిజాలు బయటకు రావాలంటే మీడియాను పిలిపించి స్వతంత్ర విచారణ జరిపించాలని, తప్పు ఎవరిదైతే ఉందో వారిపై చర్యలు తీసుకోవాలని తాము సిద్ధంగా ఉన్నామని బాలేశ్వరమ్మ స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ ఉంటే మీరు కూడా విచారణకు సిద్ధమా? అని ప్రశ్నించారు.అలాగే గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇళ్లపై దాడులు, మహిళలపై దౌర్జన్యాలు, ముగ్గురు కాంగ్రెస్ నాయకుల మృతికి కారణమైన సంఘటనలు, 2023 ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో జరిగిన దాడులు గ్రామ ప్రజలందరికీ తెలుసని ఆమె ఆరోపించారు. డబ్బు, అధికార బలంతో కేవలం 15 ఓట్ల తేడాతో గెలిచినదాన్ని నిజమైన విజయం అనుకోవాలా అని ప్రశ్నించారు.తమకు కూడా అధికారముందని, కావాలంటే ప్రతీకార చర్యలు చేపట్టవచ్చని, కానీ తమ నాయకులు గ్రామంలో శాంతి, సమానత్వం, మంచితనాన్ని బోధించారని, అందుకే ప్రజల మంచికే పని చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా వాస్తవాన్ని గ్రహించకపోతే రానున్న రోజుల్లో గ్రామ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని ఉపసర్పంచ్‌కు సంఘీభావం తెలిపారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**లింగాల,సూర్య న్యూస్:** సంక్రాంతి పండుగను లింగాల మండలంలోని ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ఉట్టిపడేలా మహిళలు, యువతులు వివిధ రంగులతో అందంగా సంక్రాంతిఎపర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ వేసిన రంగవల్లికలు అందరిని ఆకట్టుకున్నాయి. సాయంత్రం శ్రీ కోదండరామ స్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల చుట్టూ రైతులు తమ ఎద్దుల బండ్లను ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాల ప్రకారం ఐదు మార్లు తిప్పడం జరిగింది. బండ్లలో పిల్లలు, మహిళలు కూర్చొని దేవునిపై నినాదాలు ఇస్తూ ఎంతో ఉత్సాహంగా దేవాలయం చుట్టూ తిరిగారు. ముఖ్యంగా ఎద్దులపై రంగురంగుల బట్టలు వేయడంతో పాటు కాళ్లకు గజ్జెలు, మెడకు మువ్వలు, గంటలు వేశారు. సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

## జాతీయ స్థాయి మాడ్రన్ కబడ్డీ న్యాయనిర్ణేతగా తాడూరు యువకుడు ఎండి ఫయాజ్ ఎంపిక



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామానికి చెందిన ఎండి ఫయాజ్ జాతీయ స్థాయి మాడ్రన్ కబడ్డీ పోటీలకు న్యాయనిర్ణేతగా ఎంపికయ్యారు. ఈ విషయాన్ని మాడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు కూనం రామ్ రెడ్డి, తెలంగాణ మాడ్రన్ కబడ్డీ జనరల్ సెక్రటరీ ఆరే తిరుపతి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఈ నెల 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి మాడ్రన్ కబడ్డీ పోటీల్లో ఎండి ఫయాజ్ న్యాయనిర్ణేతగా వ్యవహరించనున్నారు. జాతీయ స్థాయి పోటీలకు న్యాయనిర్ణేతగా ఎంపిక కావడం తాడూరు గ్రామంతో పాటు ఉప్పునుంతల మండలానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు క్రీడా ప్రేమికులు, గ్రామస్తులు ఎండి ఫయాజ్‌కు అభినందనలు తెలియజేస్తూ, మరిన్ని ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్



**లింగాల,సూర్య న్యూస్:** విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ అన్నారు. మండల పరిధిలోని రాయవరం గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన క్రికెట్ పోటీలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. గెలుపోటములు సహజమని ప్రతి ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని తదుపరి గెలుపు సాధించేందుకు కృషి చేయాలి అన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడలు నిర్వహించడం వల్ల క్రీడాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో పోటీలు జరిపిస్తూ ఈ ప్రాంత ప్రతిష్టను మరింత పెంచిన నిర్వాహకులకు అభినందించారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి దోహదపడుతుందని అన్నారు.దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత తలచుకుని ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అంతటి శక్తి యువతకి ఉంది అన్నారు. యువకులు వ్యసనాలకు బానిస కాకుండా సామాజిక దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన మొదటి బహుమతిగా కప్, షీల్డ్ లో తోపాటు,నగదు బహుమతిని అదేవిధంగా రెండవ బహుమతి రాయవరం జట్టుకు క్యాంప్ రాయవరం సర్పంచ్ నరేష్, ఉల్లంగొండ్ల రాజు లతో కలిసి రాయవరం సర్పంచ్ పద్ధతి శ్రీను యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయవరం ఉప సర్పంచ్ శివ నందు,క్యాంప్ రాయవరం డిప్యూటీ సర్పంచ్ సూర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీలోని కొట్రా చౌరస్తా వద్ద శుక్రవారం కేంద్ర మాజీ మంత్రి దివాంగత సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కొనియాడారు, ఆయన చేసిన సేవలను అందరు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్, టీపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, నాయకులు భూపతి రెడ్డి, సంజీవ్ యాదవ్, మోతిలాల్ నాయక్, వెంకటయ్య గౌడ్, ఎజాస్, రమ కాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సంతు యాదవ్, పాండురంగారెడ్డి, గణేష్, బాలు నాయక్, చిన్న, రాహుల్, ఆరిఫ్, బాల్ రెడ్డి, రేష్మ బేగం, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## పెద్దకారుపాముల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

**- పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపూర్ విష్ణు.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని పెద్దకారుపాముల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన కాళ్ల వెంకటయ్య ప్రమాదవశాత్తు కిందపడటంతో కాళ్లకు తీవ్ర గాయాలై శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చింది. గ్రామానికి చెందిన మెరుగు రమేష్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వారి పరిస్థితిని గుర్తించిన స్థానిక నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపూర్ విష్ణు, మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు మెరుగు రాజు యాదవ్ స్థానిక నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆర్థిక సహాయం మంజూరు చేసింది.ఈ నేపథ్యంలో నేడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బాధితుల చేతికి చెక్కులను అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపూరి విష్ణు, మాజీ సర్పంచ్ దొండ శ్రీనివాసులు, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మెరుగు రాజు, మాజీ ఉప సర్పంచ్ సొంటె ఎల్లయ్యతో పాటు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నాగేంద్ర బాబు, సాతాని మహేశ్వరం, ఖలీల్, దిలీప్, సందు రవి, జంగం రాముడు, తప్పేట బుడ్డయ్య, గడ్డంపల్లి బాలరాజు, పెద్దురు కురుమయ్య, దొర రాముడు, యాతం సళేశ్వరం, పడాల అర్జున్, అగరయ్య, వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలు, నిరుపేదలు, ప్రమాదాలు మరియు అనారోగ్యాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమకు సహాయంగా నిలిచిన స్థానిక నాయకులకు, కార్యకర్తలకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు.


## ఉప్పునుంతల మండలంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**- గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన సంక్రాంతి సంబరాలు**
**- మామిళ్ళపల్లిలో ప్రత్యేక ఆకర్షణగా ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ల ప్రదక్షిణలు**
**- గ్రామాలలో క్రికెట్, ముగ్గుల పోటీలు**

**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలంలోని అన్ని గ్రామాల్లో మకర సంక్రాంతి పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాలన్నీ పండుగ శోభతో కళకళలాడాయి. పల్లె సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న దేవాలయాల చుట్టూ ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లను ఆకర్షణీయంగా అలంకరించి ప్రత్యేక ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ ప్రదక్షిణలు గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు సంప్రదాయ సంస్కృతికి ప్రతీకగా నిలిచాయి.మండలంలోని అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్యంగా మామిళ్ళపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ నరసింహారావు, గ్రామ సర్పంచి మోకురాల మోహన్ గౌడ్ ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ల ప్రదక్షిణ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు . అనంతరం స్వామివారిని పల్లకిలో గ్రామంలో ఊరేగించారు. ప్రదక్షిణలు అనంతరం భక్తులు దేవాలయాల్లో దర్శనాలు చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో యువత, మహిళలను ప్రోత్సహించేలా క్రికెట్ పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించగా, ఈ పోటీలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గెలుపొందిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు.సంక్రాంతి వేడుకల సందర్భంగా గ్రామాల్లో సంప్రదాయ సంస్కృతి ప్రతిబింబిస్తూ ఉత్సవ వాతావరణం నెలకొంది. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవడంతో ఉప్పునుంతల మండలమంతా సందడి నెలకొంది.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం. బస్సు, బైకును ఢీకొట్టిన లారీ.. బస్సులో ప్రయాణికులకు తీవ్రగాయాలు.




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి నియోజవర్గ పరిధిలోని వెల్దండ మండలం పెద్దాపూర్ సమీపంలో హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. అతివేగంగా వచ్చిన లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన అనంతరం వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ను ఢీకొంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వంగూరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన రాజు(28) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో ప్రయాణిస్తున్న సుమారు పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి వారిని వెంటనే కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు రాజు హైదరాబాదులో ఒక ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. పండుగ సందర్భంగా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చి తిరిగి విధులకు వెళు తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఇటీవలే వివాహ నిశ్చయమైందని, వచ్చే నెలలో పెళ్లి జరగాల్సి ఉండటంతో కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనతో పండగపూట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.



సూర్య
www.suryaa.com
శనివారం
17 జనవరి 2026

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమం



**కోడేరు, సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఎత్తం గ్రామ శివారులో గల రామలింగేశ్వర స్వామి గట్టుపైకి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎత్తం గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు ఎత్తం పాష అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ కులమతాలకు అతీతంగా ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఎత్తం పాషా మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి భక్తులకు అన్నదానం చేస్తూ నాణ్యమైన భోజనం అందిస్తున్నానని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే ప్రతి సంవత్సరం రామలింగేశ్వర స్వామి గట్టు దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని ఆయన అన్నారు. అన్నదాన కార్యక్రమానికి ఎవరి దాతల సహాయం లేకుండా సొంత ఖర్చులతో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు. గట్టుపైకి వచ్చే భక్తుల ఆకలి దప్పులు తీర్చడంలో ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యన వారధి "సూర్య"
### సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి



**కోడేరు, సూర్య న్యూస్:** పత్రికా రంగంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఎన్నో సమస్యల పరిష్కారానికి కేంద్రబిందువుగా నిలిచి సూర్య దినపత్రిక పని చేస్తున్నదని కోడేరు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు న్యాయం జరిగే వరకూ సూర్య పత్రిక నిరంతరం పనిచేస్తున్నదని కొనియాడారు. విలువలకు అద్దం పట్టే సూర్య పత్రికలో పలు శీర్షికలు చదవడానికి ఎంతో ఆసక్తికరంగా ఉంటాయని ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్నదని తెలిపారు. దేశ, రాష్ట్ర రాజకీయాలను పరిస్థితులను ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రోత్సహించే పత్రిక సూర్య దినపత్రిక అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, వార్డు సభ్యులు మిద్దె రామకృష్ణ, ఆది శరత్ బాబు, మిద్దె నాగేష్, అశోక్, మద్దిలేటి, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా మకర సంక్రాంతి పర్వదినం.



**పదర. సూర్య న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో గురువారం నాడు మకర సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమ తమ ఇండ్లను పరిశుభ్రంగా చేసి ఇంటి ఆవరణలో రకరకాల ముగ్గులను వేసి అందులో గొబ్బెమ్మలను ఉంచి నవధాన్యాలను పోశారు. అదేవిధంగా రకరకాల పిండి వంటలను తయారు చేసుకుని కుటుంబ సభ్యులు సంక్రాంతి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. అదేవిధంగా పిల్లలు పతంగులను ఎగరవేశారు. ఈ పండుగకు హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లినవారు తిరిగి తమ తమ సొంత గ్రామాలకు చేరుకుని సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

## పండుగ పూట విషాదం
### - గుండెపోటుతో ఉప సర్పంచ్ మృతి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని ఇప్పటూరులో సంక్రాంతి పర్వదినమున విషాదం నెలకొన్నది. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఉపసర్పంచిగా గెలుపొందిన బెస్త సూరి(40)కి గురువారం ఉదయం గుండెపోటు రాగా, కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడి వైద్యులు పరీక్షించి సూరిని మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లవలసిందిగా సూచించారు. దీంతో జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో సూరి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సూరి మృతితో ఇప్పటూరులో సంక్రాంతి పర్వదినమున విషాదఛాయలు అల్ముకున్నాయి.

## ముగిసిన సంక్రాంతి సంబరాలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఈ నెల 14,15,16మూడు రోజులు భోగి, సంక్రాంతి, కనుమ పండగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు శుక్రవారంతో ముగిశాయి. మండలంలోని పలు గ్రామాలలో క్రికెట్, వాలీబాల్, కబడి, ముగ్గుల, భజన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి గ్రామ సర్పంచులు, అతిథులు బహుమతులు అందజేశారు.

## చిన్నారి భవిష్యత్తుకు శ్వాసనిచ్చే సేవ



### - వనపర్తిలో నియోనేటల్ అంబులెన్స్ సేవలు, వనపర్తి జిల్లా 108 మేనేజర్ మెహబూబ్



**రేవల్లి సూర్య న్యూస్ :** నావజాత శిశువు కు శ్వాస సంబందించిన ఇబ్బందులు లేకుండా వారికీ శ్వాసనిచ్చి, వారి ప్రాణాలు కాపాడేందుకు నియోనేటల్ అంబులెన్స్ సేవలను జిల్లా లో ఉన్న 108 సేవలలో ఉన్నట్టు వనపర్తి జిల్లా 108 మేనేజర్ మెహబూబ్ తెలిపారు. ఒక కార్యక్రమం లో అయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకి మూలాలుగా మారే చిన్నారుల ప్రాణ రక్షణ మా ధ్యేయం. ఆ ధ్యేయ సాధన కోసం జివికె ఇఎంఆర్ఐ ఆధ్వర్యంలో నియోనేటల్ అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేస్తూ, ప్రతి శిశువుకు దేవుడిచ్చిన జీవితాన్ని రక్షించేందుకు అంకితభావంతో పనిచేస్తున్నాం అని అన్నారు. చిన్నారి పుట్టుకతోనే భవిష్యత్తు మొదలవుతుంది. ఆ చిన్నారి భవిష్యత్తుకు మొదటి శ్వాసను కాపాడటం సమాజానికి ఉన్న అత్యంత గొప్ప బాధ్యత. అటువంటి మహత్తర బాధ్యతను భుజాలపై మోస్తూ, వనపర్తి జిల్లాలో జివికె ఇఎంఆర్ఐ ఆధ్వర్యంలోని నియోనేటల్ అంబులెన్స్ సేవలు మానవత్వానికి అద్భుతమైన ప్రతీకగా నిలుస్తున్నాయి. చిన్నారులు జన్మించిన కొన్ని నిమిషాల్లోనే పలు కారణాలతో శ్వాస ఆగిపోవడం, తక్కువ బరువు, గుండె--ఊపిరితిత్తుల లోపాలు, ఇన్‌ఫెక్షన్లు వంటి పరిస్థితులు ఎదురైనప్పుడు చిన్నారికి సమయమే ప్రాణం అవుతుంది. ఆ అమూల్యమైన క్షణాలను కాపాడేందుకు ఈ నియోనేటల్ అంబులెన్స్‌ను కదిలే ఎన్ఐసియూ (నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్)గా రూపాంతరం చేశారు. ఈ అంబులెన్స్‌లో ఇన్క్యుబేటర్, నియోనేటల్ వెంటిలేటర్, మల్టీ పారా మానిటర్, సిరింజ్ పంప్, ఆక్సిజన్, ఎయిర్ మిక్సింగ్ సిస్టమ్, సక్షన్ మెషిన్, థర్మల్ కేర్ యూనిట్, ప్రాణరక్షక ఔషధాలు వంటి అత్యాధునిక,, విలువైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. దీంతో ప్రయాణం సాగుతున్న ప్రతి క్షణం చిన్నారికి ఆసుపత్రిలో లభించే స్థాయిలో సంపూర్ణ వైద్య సంరక్షణ అందుతోంది. 24 గంటలు 365 రోజులు ఎలాంటి విరామం లేకుండా స్పందిస్తున్న ఈ సేవలు వనపర్తి జిల్లాలో లెక్కలేనన్ని నవజాత శిశువుల జీవితాల్లో వెలుగులు నింపాయి. కాల్ వచ్చిన క్షణం నుంచి సంఘటన స్థలానికి చేరడం, శిశువును స్థిరపరచడం, అత్యున్నత వైద్య కేంద్రానికి సురక్షితంగా తరలించడం వరకు ప్రతి దశలోనూ అత్యుత్తమ ప్రమాణాలు పాటించబడుతున్నాయి. ఈ మహత్తర సేవల వెనుక ఉన్నవారు సాధారణ ఉద్యోగులు కాదని, వారు ప్రాణరక్షకులు గా. శిక్షణ పొందిన ఇ ఎం టీ లు, అపార అనుభవం గల అంబులెన్స్ పైలట్‌లు, అత్యాధునిక కమాండ్, కంట్రోల్ సెంటర్ సమన్వయం ఇవన్నీ కలిసి ఒక్క చిన్నారి ప్రాణం కోసం యుద్ధం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులకు దూరంగా ఉన్న కుటుంబాలకు ఈ నియోనేటల్ అంబులెన్స్ సేవలు నిజంగా వరంగా మారాయి. లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేట్ ఎన్ఐసియూ రవాణా అవసరం లేకుండా, జివికె ఇఎంఆర్ఐ ఆధ్వర్యంలో ఉచితంగా అందుతున్న ఈ సేవలు సామాన్య ప్రజలకు అపారమైన భరోసాను అందిస్తున్నారని మహబూబ్ తెలిపారు.

## మున్సిపల్ కార్పొరేషన్‌లో దళితులకు రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన
### - తీవ్ర అన్యాయం మల్లెపోగు శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలో దళిత సమాజానికి ఘోరమైన అన్యాయం జరిగింది. మొత్తం 60 డివిజన్లు ఉన్న కార్పొరేషన్‌లో రాజ్యాంగం కల్పించిన 15% నుండి 17% వరకు రిజర్వేషన్ ఇవ్వాల్సి ఉండగా, కేవలం 3 సీట్లకే పరిమితం చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం. ఈ రోజు మహబూబ్ నగర్ పట్టణ కేంద్రం లోని బుద్ధ భవన్ లో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాల్ వీరా దక్షిణ తెలంగాణ అధ్యక్షులు ఐతీ. మల్లెపోగు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో దళితుల అత్యవసర సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 243 ప్రకారం, స్థానిక సంస్థలలో ఎస్సీ (దళిత) వర్గాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ మహబూబ్ నగర్‌లో ఆ రాజ్యాంగ ఆదేశాలను పూర్తిగా విస్మరించి, దళితుల రాజకీయ ప్రతినిధిత్వాన్ని అణిచివేసే విధంగా రిజర్వేషన్ ఖరారు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తోంది. 60 డివిజన్లలో కనీసం 9 నుండి 10 డివిజన్లు దళితులకు రిజర్వ్ కావాలి. కానీ కేవలం 3 సీట్లు ఇవ్వడం అంటే దళితుల హక్కులను కాలరాసినట్లే. ఇది కేవలం పరిపాలనా తప్పిదం కాదు, సామాజిక న్యాయంపై చేసిన దాడి. ఈ నిర్ణయం వెనుక ఉన్న అధికారుల బాధ్యతారాహిత్యాన్ని తక్షణమే విచారించాలి. రిజర్వేషన్ జాబితాను వెంటనే సవరిస్తూ, రాజ్యాంగానికి అనుగుణంగా దళితులకు తగిన సంఖ్యలో డివిజన్లు కేటాయించాలి. లేకపోతే, దళిత సంఘాలు, సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాలతో కలిసి న్యాయపరమైన పోరాటం, రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని స్పష్టంగా తెలియజేస్తున్నాము. ఇది దయ కాదు హక్కు. ఇది ఉపకారం కాదు రాజ్యాంగ బాధ్యత. దళితుల హక్కుల కోసం పోరాటం ఆగదు! ఈ కార్యక్రమం లో నాయకులు దినేష్, జయన్న, జీవరత్నం, కృష్ణ మౌర్య, రవి, మహేష్, అరుణ్ కుమార్, వెంకటేష్, యాదయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** శుక్రవారం జిల్లా గిరిజన సేవా సంఘం అధ్యక్షులు దేవసోత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాబోయే ఎన్నికల నేపథ్యంలో, భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని గిరిజన సేవా సంఘం తరపున మహబూబ్నగర్ కార్పొరేషన్ కమిషనర్ డి ప్రవీణ్ కుమార్ రెడ్డి కు వినతి పత్రం ఇచ్చారు. అధ్యక్షులు దేవసోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ, మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 60 డివిజన్లలో, జనాభా ప్రాతిపదికన మరియు రాజ్యాంగ నిబంధనల ప్రకారం గిరిజనులకు కనీసం 6 డివిజన్లు 10 శాతం)కేటాయించాలి అన్నారు. ఇది గిరిజనుల న్యాయమైన హక్కు. గతంలో జరిగిన అన్యాయం పునరావృతం కాకుండా, ఈసారి ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే రిజర్వేషన్ల ఖరారులో పారదర్శకత పాటించాలి అని కోరారు. గిరిజన సామాజిక వర్గానికి రాజకీయ భాగస్వామ్యం కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యమని, కమిషనర్ సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి దృష్టికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా గిరిజన సేవా సంఘం అధ్యక్షులు దేవసోత్ లక్ష్మణ్ నాయక్, కోశాధికారి వి.కిషన్ పవర్, గిరిజన విద్యార్థి సేవా సంఘం అధ్యక్షులు రామావత్ రవి రాథోడ్, కె.రేఖ్యా నాయక్ ,మాల మాదిగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మండలంలో సంక్రాంతి పండుగ వేడుకలు



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండలంలో సంక్రాంతి పండుగను గురువారంనాడు అత్యంత వైభవంగా జరుపుకున్నారు ప్రతి ఇంటి ముందు మహిళలు ముగ్గులు వేసి ఆవు పేడతో చేసిన గొంతెమ్మలను పెట్టారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎద్దుల బండ్లు ట్రాక్టర్లు ఆలయం చుట్టూ ప్రదక్షణ చేసి ఊరేగింపు చేశారు ఊరేగింపులో పాల్గొన్న వారికి సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు ఉపసర్పంచ్ కేశవులు ఎండి మతిన్ మన్యం నాయక్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు శివ ఎంగరి గల్ల బాలచంద్రి ఉషమ్మ అడ్వకేట్ ఆంజనేయులు గాజుల కోదండం ఓంకార్ మూర్తి ఉన్నారు మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కోలాటాలు మహిళలు బొడ్డెమ్మ వేశారు ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు పోలికపాడు తాడిపర్తి గ్రామాల్లో సాంప్రదాయబద్ధంగా పండుగ జరుపుకున్నారు.

## సూర్య పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై, ప్రజా ప్రతినిధులు



**మదనాపురం సూర్య:** మదనాపురం మండల కేంద్రంలో సూర్య దినపత్రిక నూతన 2026 క్యాలెండర్ ను ముఖ్య అతిథులుగా మదనాపురం నూతన ఎస్సై జగదీశ్వర్, ప్రజా ప్రతినిధు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి ఏర్పడే వారధిగా పనిచేస్తాయని, ప్రజా సమస్యలను అర్థం చేసుకోవడానికి పత్రికల పాత్ర ఎంతగానో కీలకమని పేర్కొన్నారు. వారు సూర్య పత్రికకు అభివృద్ధి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్డే రాములు, కోఆర్డినేటర్ చుక్క మహేష్, సర్పంచులు, రామకృష్ణ, గుడూషా , అంజద్ అలీ, హనుమాన్ రావ్, కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం చైర్మన్ రాజ వర్ధన్ రెడ్డి, వెంకటనారాయణ, జయంతి, శ్రవణ్ కుమార్ రెడ్డి, వెంకటేశ్ యాదవ్, చాంద్ పాషా, మొగిలన్న , పెంటన్న జర్నలిస్ట్ రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో భారీగా చేరికలు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ముందు వివిధ పార్టీల యువకులు గురువా రం భారీగా బిజెపిలో చేరారు. పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ ఆధ్వర్యంలో 19వ వార్డుకు చెందిన 50 మంది యువకులు బిజెపి రాష్ట్ర నాయకులు నాగు రావు నామాజీ ,కే.రతంగ పాండు రెడ్డి ,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ సమక్షంలో బిజెపి లో చేరారు. వాటికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో యువకులు పెద్ద సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతు న్నారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సి పాలిటి పై బిజెపి జండా ఎగు రవేయడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపు నిచ్చారు.పట్టణంలో అభివృద్ధి జరగాలన్నా బిజెపితోనే సాధ్యమని సమస్య వచ్చిన ముందుండి పోరాడేది బిజెపి నాయకులు మాత్రమేనని అందుకే తాము బిజెపిలో చేరడం జరిగిందని పార్టీలో చేరిన యువకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## దేవరకద్ర టు నందిపేట బస్సు సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ వయా నందిపేట్, జీనుగురాల, డోకూర్ టు దేవరకద్ర వెళ్లే బస్సు సర్వీసును గురువారం రోజు ప్రారంభించరూ, నందిపేట. నుండి జినగారాల.డోకూర్. గ్రామంలో బస్సుకు పూజ చేసి ప్రారంభించారు.వారే స్వయంగా బస్సు నడిపరూ. కొంత దూరం. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ .మాట్లాడుతూ... మహబూబ్ నగర్ మరియు దేవరకద్ర వెళ్లేందుకు నందిపేట్, జీనుగురాల, డోకూర్. గ్రామాల ప్రజలు బస్సు సర్వీసు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాజాపూర్ దేవాంగ సమాజ నూతనకమిటీఎన్నిక.

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి మాత దేవాలయంలో శు క్రవారం దేవాంగ సమాజ నూతన కమిటీఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రమాణ స్వీకారంచేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కత్రి సుభాష్ మండికి శ్రీనివాసులు కార్యదర్శులు బంక శ్రీధర్ మండికి ఆనంద్ నాతోపాటు కోశాధికారి కవ్వ శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకొని అభినందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ దేవాంగ సమాజ అభివృద్ధి కోసం నిరంతరంగా కృషి చేస్తామనిఅన్నారు. దేవాంగ సమాజ సభ్యుల సహకారంతో ముందుకు వెళతామన్నారు.సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి కార్యక్రమంలో తమ వంతు సహాయంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. సభ్యుల సహకారంతో దేవాంగ సమాజ అభివృద్ధికి తోడ్పడుతామని వారు పేర్కొన్నారు అనంతరం నూతన కమిటీ సభ్యులను దేవాంగ సమాజం సభ్యులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాజాపూర్ దేవాంగ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్, పెన్నుల పంపిణీ



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట పట్టణం లోని 9వ వార్డులో శుక్రవారం మాజీ కౌన్సిలర్ బి.కృష్ణ ఆధ్వ ర్యంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్లు ఆంజనే యులు,అశోక్ పదోతరగతి విద్యార్థుల పరీక్షలు సందర్బం గా విద్యార్థులకు ప్యాడ్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ పరీక్షలు బాగా రాసి మంచి గ్రేడ్ సాధించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలు,ప్రసాద్,దేవిశ్రీ ప్రకాష్, అశోక్,ఆనంద్,లింగరాజు,రాజు,అజయ్,ప్రవీణ్ తదితరు లు పాల్గొన్నారు.

## సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సూర్య రిపోర్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ సురేష్ చేతుల మీదుగా సూర్య నేటీ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి విడుదల చేశారు. సమాజానికి ఉపయోగపడే విధంగా ముఖ్యమైన రోజులు, పండుగలు, సమాచారంతో ఈ క్యాలెండర్ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సూర్య పత్రిక ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రతిక్షణం ప్రజల కోసం మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో అవినీతి అక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తేస్తూ ప్రజా సమస్యలపై ప్రతి క్షణం ప్రజల కోసం అహర్నిశలు సూర్య అక్షరంతో సమస్యలు పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం, గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా ముగ్గులపోటి



**రాజోలి సూర్య న్యూస్:** ఈరోజు రాజోలి మండల కేంద్రంలోభక్త వినాయక బృందం ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబిక అడివేశ్వర స్వామి దేవాలయం నందు మకర సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించారు ఈ పోటీలోగెలిచినవారికి బహుమతులు అందజేశారు ప్రథమ బహుమతి ఈ రాధమ్మ వైఫ్ ఆఫ్ చిట్టి బాబు రెండవ బహుమతి బి వీరేశ్వరి డాటర్ ఆఫ్ బి శివప్రసాద్, మూడవ బహుమతి విద్య శ్రీ డాటర్ ఆఫ్ మహేంద్ర బాబు, నాలుగవ బహుమతి రేణుక వైఫ్ ఆఫ్ బ్రహ్మ ఐదవ బహుమతి సి లత డాటర్ ఆఫ్ సి సోమన్ ఈ యొక్క కార్యక్రమానికి బహుమతులు అందించిన దాతలు సిరిసాల మహేష్ రుమాల రమేష్ విష్ణు ప్రతాప్ కొంకతి రాము గద్వాల లక్ష్మీనారాయణ గడిగ పరమేష్ అడవి స్వామి శివస్వాములు ..కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు. వీరందరికీ మరియు ముగ్గుల వేసే కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు అందరికీ శ్రీ భక్త వినాయక బృందం వారి తరపున (టీం వర్క్) ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు.

## సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు



**మల్దకల్ సూర్య న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు..ఈ ముగ్గుల పోటీలలో మొదటి విజేతలుగా రేణమ్మ,భీమమ్మ,రెండవ విజేతలుగా పవిత్ర,సింధు,మూడవ విజేతలుగా సంధ్య, రేవతి నిలిచిన వారికి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి బహుమతులు అందజేసినారు..ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ మహిళలు గృహిణులుగా కాకుండా విద్య,రాజకీయ, ఆర్థిక, కళారంగంలో అత్యున్నత స్థాయిలో నిలవాలని,సంక్రాంతి పండుగ ప్రతిఒక్కరూ రైతులు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి నర్సిములు, వార్డు మెంబెర్స్ శివ, వెంకటేష్, పరుశరాముడు, గ్రామస్తులు అశోక్, ప్రశాంత్, ఉల్వ నర్సింహా తదితరులు పాల్గొన్నారు

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు : మద్దూర్ మహేష్ గురుస్వామి



**దామరగిద్ద సూర్య న్యూస్ :** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మద్దూరు శాఖ వారి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక హనుమాన్ టెంపుల్ లో మహేష్ గురు స్వామి 85 రోజుల దీక్ష పూర్తి చేసుకొని ఇరుముడితో శబరిమల బయలుదేరి వెళ్లారు. ఇట్టి ఇరుముడి కార్యక్రమంలో గురు స్వాములు దామరగిద్ద శంభులింగం, శ్రీనివాస్ రెడ్డి పేదిరిపాడు, వెంకటేష్ గట్రెడ్డిపల్లి, బుగ్గప్ప, గోవిందు, నరేష్ తో పాటు స్థానిక మహిళలు, కుటుంబ సభ్యులు, శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు.. ఊరు వాడ సంక్రాంతి పండుగ వాతావరణం..







**కోస్గి సూర్య న్యూస్:** మకర సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కోస్గి మున్సిపల్ తో పాటు మండల ప్రజలు సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసి,ఉత్సాహంగా గాలి పాటలను ఎగురవేశారు. ఊరూరా మకర సంక్రాంతి పండుగ వేడుకలలో ప్రజలు మునిగిపోయారు. యువతులు,మహిళలు ఇంటింటా ముత్యాల ముగ్గులు,రంగవల్లులు అద్దుతూ గొబ్బెమ్మలను ముగ్గులో అలంకరించి నవధాన్యాలతో పూజలు చేసి సంక్రాంతి లక్ష్మికి నైవేద్యాలతో నివేదన చేసి ప్రత్యేక పూజలు చేసి లక్ష్మీ దేవిని ఇళ్లలోకి ఆహ్వానించారు. ఇంటిల్లిపాది సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో గంగిరెద్దులను,డూడు బసవన్నలను ఇంటింటికి తిప్పుతూ,హరిదాసు కీర్తనలతో పండగ వాతావరణం సందడిగా మారింది. యువకులు గాలి పటాలను ఎగురవేస్తూ పతంగుల పోటీలను జరుపుకున్నారు.గ్రామీణ ప్రాంతాలలో యువత క్రికెట్,వాలీబాల్ పోటీలలో పాల్గొని ఉత్సహంగా పండగ సంబరాలను జరుపుకున్నారు.అదే విధంగా కోస్గి పట్టణంలో ఎకో ఫ్రెండ్లీ అసోసియేషన్ తరుపున కళాశాల మైదానంలో పతంగుల పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.

## సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండ్ల:



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో సూర్య నేటి దినపత్రిక సూర్య ప్రత్యేకమైన గుర్తింపు పొందిందని ప్రభుత్వం, రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దిన నిత్యం ప్రజలకి వాస్తవాలను తీసుకువెళ్లిన ఘనత సూర్య దినపత్రికకు దక్కుతుందని కొనియాడారు. నిజాలను నిర్భయంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ నిష్పక్షపాతంగా, పార్టీలకు అతీతంగా, నిజం నిర్భయంగా ప్రకటిస్తున్న సూర్య పత్రిక దినదినాభివృద్ధి చెందలన్నారు. సూర్య దినపత్రిక బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారంలో ఎంతో కీలకపాత్రను పోషించిందని, పత్రికలు అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారిదిగా నిలుస్తున్నాయని, అదేవిధంగా నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులకు, పాఠకులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విక్రమ్ సింహారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రమేష్ రెడ్డి, గంట రమేష్, కొత్త గణేష్, సూర్య రిపోర్టర్ సత్యం, అనిల్, సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్ ముకుందరావు, ఉలిగేపల్లి తిప్పన్న, రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సి పి ఎల్ ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించిన గ్రామ పెద్దలు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ వాని పల్లి గ్రామంలో సిపిఎల్ చాకలివానిపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ 1 ఫైనల్ మ్యాచ్ ను శుక్రవారం గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో జాతీయ గీతం ఆలపించి మ్యాచ్ ను ప్రారంభించడం జరిగింది. ఎంతో ఉత్సాహంగా ఆడిన ఈగల్ టీం జి లాలు యాదవ్ జట్టు మొదటి బహుమతి గెలుపొందారు. రెండవ బహుమతి బి హరీష్ కుమార్ దక్కించుకున్నారు.ఆటలో గెలుపొందిన వారికీ సర్పంచ్ బి. రాజ్ కుమార్, ఉప సర్పంచ్ జి. శ్రీనివాస్, గ్రామ పెద్దలు బి. రామ్ రెడ్డి, బి. హన్మి రెడ్డి,కే. అంజమ్మ కప్ లను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గజ్జి వెంకటప్ప, కె ఆంజనేయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సంక్రాంతిసంబరాలు



**రాజోలి సూర్య న్యూస్:** సంక్రాంతి సందర్భంగాజోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామంలో రైతు సంబురాలు అంబరాన్ని అంటాయి ఈ సందర్బంగా ఎద్దుల బండ్ల గిరక పోటీలు నిర్వహించారు ఈ పోటీలో గద్వాల్ జిల్లా నలుమూలల నుండి ఎద్దుల బండ్లు తరలి వచ్చారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుబ్బారెడ్డి ఉదయం పూజలు నిర్వహించి పోటీలు ప్రారంభించారు పోటీలో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు రైతులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** సంక్రాంతి సంబరాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మకర సంక్రాంతి పర్వదినాన రంగళల్లులుబంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో పల్లెలు కళకళలాడాయి. ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులు,మధ్యలో గొబ్బెమ్మల పసిడి కాంతి, తలుపులపై మామిడి తోరణాల హరిత సౌందర్యం ఇవన్నీ కలసి మన సంప్రదాయ వైభవాన్ని మరింత అందంగా, గర్వంగా ప్రతిబింబించారు. జంగమ దేవరుల జేగంటల నాదం, హరిదాసుల కీర్తనల భక్తి రసం,డూడూ బసవన్నల ఆటపాటల ఆనందం... ఇవ న్నీ కలసి మన తెలుగు సంస్కృతీ వైభవాన్ని లోక మంతా చాటారు. ఈ మకర సంక్రాంతి మీ జీవితాల్లో కొత్త వెలుగులు, కొత్త ఆశలు, కొత్త విజయాలు నింపాలని మన సారా కోరుకుంటూ ఒకరి కొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

## దశాబ్దాల కల ... మక్తల్ కోర్టు..

**నేడు హైకోర్టు జడ్జి చేతుల మీదుగా ప్రారంభం..**

**హాజరుకానున్న మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా న్యాయమూర్తులు..**




మక్తల్ సూర్య న్యూస్ : దశాబ్దాల కాలంగా మక్తల్ ప్రాంత వాసులు ఎన్నో ఏళ్ల తరబడి వేచి చూస్తున్నా కోర్టుకల నేటితో వారి నిరీక్షణకు తెరపడనుంది. నేడు మక్తల్ బస్టాండ్ సమీపంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం పక్కన గతంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఉన్న భవనంలో... మక్తల్ సివిల్ కోర్టు ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీహరి కోర్టు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దశాబ్దాల తరబడి మక్తల్ ప్రాంతవాసులు.. ముఖ్యంగా కర్నాటక సరిహద్దు వెంబడి ఉన్న ప్రజలు దాదాపు 100 కిలోమీటర్ల ప్రయాణించి నారాయణపేట్ కోర్టుకు కేసుల కోసం హాజరు కావలసిన దుస్థితి ఉండేది. అయితే మక్తల్ ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరి ఎన్నికైన వెంబడే మక్తల్ కోర్టు ప్రక్రియ ఉపందుకోగా.. చివరకు అనేక అవాంతరాలను దాటి ఎట్టకేలకు శనివారం రోజు మక్తల్ కోర్టు..ఈ ప్రాంత వాసుల కోసం అందుబాటులో రానుంది. కోర్టు ఏర్పాటుతో ఈ ప్రాంతవాసులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కోర్టు కేసుల కోసం వందల కిలోమీటర్లు తిరిగే పరిస్థితి తప్పుతుందని ఆనందపడుతున్నారు. ముఖ్యంగా మక్తల్ లో కోర్టు ఏర్పాటు కోసం విశేష కృషి చేసిన మంత్రి వాకిటి శ్రీహరి చొరవను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కమనీయంగాశ్రీనివాస కల్యాణం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అంబాభ వానీ ఆలయంలో శుక్రవారం రాత్రి లోక కళ్యాణం కోసం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,గాయత్రి దంపతులు నిర్వహించిన శ్రీనివాస కల్యాణం కమనీ యం రమణీయంగా కన్నుల పండుగలాజరిగింది. శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రో చ్చారణ లతో కల్యాణం జరిగింది. ఈ కల్యాణంతో నారాయణపేట సమృద్ధి కావాలని వేద పండితులు వేడుకున్నారు. ఈ కల్యాణం తిలకించేందుకు వందలాది మంది భక్తులు తరలి వచ్చి కల్యాణం చూసి తరించా రు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలుస్వీకరించారు. అనంతరం నిర్వాహకులు నందు నామా జీ దంపతులు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.

## ప్రభ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని అంబగుడి శ్రీ ఉమామహేశ్వర ప్రభ మహెూత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రాత్రి నిర్వహించిన ప్రభుత్వం అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రభ శుక్రవారం తెల్లవారుజామున శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రం చేరుకుంది. అనంతరం ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా పురోహితులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు.

## ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు దంపతులు.





**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వరం పుణ్యక్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిజెపి నేత గువ్వల బాలరాజు వారి సతీమణి అమల స్వామివారికి ప్రత్యేక పూజలునిర్వహించి,ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శివపార్వతుల కళ్యాణం ఉమామహేశ్వర క్షేత్రంలో జరగడం కనిపిస్తుందని, ఎన్నడూ లేని విధంగా ఇతర రాజకీయ పార్టీల నాయకులను ప్రజాప్రతినిధులు ఉన్న సమయంలో కళ్యాణ ప్రాంగణానికి భక్తులను రాకుండా ఆంక్షలు విధించడం తోపాటు ప్రతిపక్షక నాయకులు వచ్చినప్పుడు ఇక్కడ దేవుడు దగ్గర దర్శనం కూడా కళ్యాణం ముగిసిన తర్వాత అందరు ప్రజాప్రతినిధులు ఈ ప్రాంగణాన్ని వీడి తర్వాత దర్శనం చేసుకుందాం అంటే అటువంటి సౌకర్యం లేకుండా ఏర్పాటు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# కర పత్రం విడుదల చేసిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ మైనారిటీ రెసిడె న్షియల్ పాఠశాలలు, జూని యర్ కళాశాలాలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవే శాల ప్రారంభానికి సంబంధిం చిన ప్రచార కరపత్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ నారా యణపేట జిల్లా పరిధిలోగల ఒక బాలుర పాఠశాల, ఒక బాలికల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలు అన్ని వర్గాలకు అలాగే 6వ 7వ 8వ తరగతులు మైనార్టీ వర్గాలకు మాత్రమే దరఖాస్తుల ఆహ్వా నించడం జరుగుతుందని ఆమె తెలిపారు. టీ.జీ.ఎం. ఆర్.జే సి-బాలికలు, మక్తల్ (ఎంపీసీ,బైపీసీ), టీ.జీ.ఎం.ఆర్.జే సి బాలురు, నారాయణపేట (ఎంపీసీ, బైపీసీ), ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవే శలకు ఫ్రీ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ : tgmreistelangana.cgg.gov.ఇన ద్వారా లేదా పాఠశాల/ కళాశాలలలో సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్య క్రమంలో ఉర్దూ ఆఫీసర్ షమీం , విజిలెన్స్ ఆఫీసర్స్ జమీర్ ఖాన్, మసూద్ , ప్రిన్సిపల్స్ జగదీశ్వర్ , ఖాజా మహబూబ్ ఖాన్ , ఎలిజబెత్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించిన ఎస్పై



నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ : నారాయణపేట జిల్లా కొత్త బస్టాండ్ ఆవరణలో ఎస్పై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ డ్రైవర్లు, వాహనదా రులకు “అరైవ్ అలైమ కార్యక్రమం ద్వారా విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పై వెంకటేశ్వర్లు మాట్లా డుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహ రించాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రత్యేకంగా మద్యం సేవించి వాహనాలు నడప కూడదని, వేగ నియంత్రణ పాటించాలి, సీట్ బెల్ట్/హెల్మె ట్ తప్పనిసరిగా ధరించాల న్నారు. మొబైల్ ఫోన్ ఉప యోగించకుండా వాహనం నడపాలని, ట్రాఫిక్ నియమా లు కచ్చితంగా పాటించాలనీ సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రమా దాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎం లావణ్య, ఏ ఎం వి ఐ సాయి తేజ రెడ్డి, తదితరులు పాల్గొ ని, డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన డ్రైవర్లు, వాహన దారులు పోలీసుల సూచన లను స్వీకరించి, నియమాలు పాటిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఎస్పై వెంకటేశ్వర్లు తెలిపారు.

## నిడ్జింత ప్రీమియర్ లీగ్ సిజన్ -5 ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన జై హనుమాన్ టిం రన్నర్ గా నిలిచిన భజరంగ్ దళ్ టీం.





**మద్దూరు సూర్య న్యూస్ :** నిడ్జింత గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలోని 5 రోజులపాటు తలపడిన టీశీలకు మొదటి బహుమతి సర్పంచ్ రజిత శ్రీనివాస్ రెడ్డి 20 000 ఇవ్వగా రెండో బహుమతి మాజీ సర్పంచ్ లావణ్య రాజశేఖర్ రెడ్డి 15000 రూపాయలు విజేతలకు ఇచ్చారు గ్రామంలో యువకులు చదువు, క్రీడాలతో పాటు గ్రామంలో జరిగే కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా పాల్గొనీ గ్రామంలో అందరు కలిసి ఉండాలని రాజు గౌడ్ అన్నారు, సిసన్-5 క్రికెట్ కోసం ముందుకు వచ్చిన స్పాన్సర్స్,క్రీడాకారుల కోసం టీషర్ట్ స్పాన్సర్స్, మైనేజ్మెంట్ ధన్యవాదలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,రవీందర్ రెడ్డి,అంజిలయ్య,పంతులు కిష్టప్ప శివశంకర్, విజయ్ కుమార్, జీవీ,నారాయణ,బాలు శ్రీనివాస్ రెడ్డి,నరేందర్, నాగేష్ ,రాఘవ రెడ్డి, తిరుపతి,అనిల్ పురుషోత్తం, బాలు, బాలకృష్ణ,క్రీడాకారులు తదితరుల పాల్గొన్నారు.

## జననేతకు ఘనంగా జన్మదిన వేడుకలు



**ఊర్కొండ, సూర్య న్యూస్:** జననేత మాదారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు ధ్యాప నిఖిల్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలోని కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారిపై కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానుల కోలహాలంతో ప్రధాన రహదారి కిక్కిరేసి ఆయన పాటలతో పలువురు నృత్యాలు చేసి అభినందనలు తెలుపుకుంటు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ వేడుకల్లో సర్పంచులు రమేష్ నాయక్, రుక్మారెడ్డి, బంగారు, మహేష్, రేణమ్మ తిరుపతయ్య, వీనిల ధర్మేందర్ రెడ్డి, శైలజ శ్రీశైలం, సోనీ నర్సింహా, అంజమ్మ హన్మంతునాయక్ ఉప సర్పంచులు ఆయూబ్ పాషా, పోలె రాజు, తిరుపతి నాయక్ ఆలయం చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ మైనారిటీ సెల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపి నాయక్, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ సేవాదళ్ మండలాధ్యక్షుడు గణేష్ నాయకులు మనోహర్ రెడ్డి, మధు రెడ్డి, జగదీష్ ముదిరాజ్, లోహిత్ రెడ్డి, దయాకర్ తదితరులు ఉన్నారు.

## ఇండియన్ ఆర్మీ డే సందర్భంగా కొన్నూరు గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన మాజీ సైనికులు



**మదనాపురం సూర్య:** మదనపురం మండలం లోని కొన్నూరు గ్రామంలో గురువారం రోజు ఇండియన్ ఆర్మీడే సందర్భంగా మాజీ సైనికులు ఎ సర్వీస్ సైనికులు కలిసి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది . ముఖ్యఅతిథిగా కోన్నూరు గ్రామ సర్పంచ్ రసూల్ బి గుడూషా హాజరై క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని అని అన్నారు. ఫైనల్లో గెలుపొందిన మొదటి బహుమతి సుంకల నరేష్, రెండవ బహుమతి రఫిక్ టీం కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సైనికులు ఢిల్లీ బాల్ రెడ్డి , రఘునాథ్ రెడ్డి, కొండ శేఖర్ రెడ్డి ,సుధాకర్ గౌడ్ , నందిమల్ల బాలరాజ్ ,కాల్వకాడి రమేష్, కాకి మహేష్ , గ్రామ యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సమర శంకరం పూరించనున్న సీఎం.

## ముఖ్యమంత్రి పర్యటన పై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన పై శుక్రవారం అచ్చంపేట పట్టణంలో మున్సిపాలిటీ చైర్మన్ , మరియు కౌన్సిలర్ లు ,కో ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపాలిటీ కమిషనర్ ,అధికారులతో మరియు.అచ్చంపేట మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ఆర్పి, సిఆర్పి లతో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం పర్యటన బహిరంగ సభ ఏర్పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ మురళి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా అధికారులు ఆర్పీలు సిఆర్పిలు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి పండుగ



**వంగూరు సూర్య న్యూస్.** మండలంలో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మకర సంక్రాంతి సందర్భంగా గురువారం మహిళలు తమ తమ ఇండ్లను పరిశుభ్రంగా చేసుకుని ఇంటి ఆవరణలో రకరకాల ముగ్గులను వేసి సంప్రదాయ బద్ధంగా అందులో గొబ్బెమ్మలను ఉంచి నవధాన్యాలను పోశారు. అదే విధంగా రకరకాల పిండి వంటలను తయారు చేసుకుని సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులు ఆనందోత్సవాలతోజరుపుకున్నారు.చిన్నారులుయువకులుపతంగులనుఎగురవేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో యువకులు విద్యార్థులకు ఆటల పోటీలు మహిళలకు ముగ్గుల పోటీలు బండలాగుడు ఎద్దుల పోటీలను నిర్వహించడం జరిగింది. పట్టణ ప్రాంతాల నుండి సొంత గ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి



**కోడేరు, సూర్య న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ప్రశాంతతను కలిగిస్తాయని తీగలపల్లి సర్పంచ్ దేవరపాగ సురేష్ అన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని తీగలపల్లి లో సంక్రాంతి పండగ పురస్కరించుకుని శుక్రవారం ఫైనల్ పోటీలో గెలుపొందిన క్రికెట్ జట్లులకు బహుమతులు, షీల్డ్ లు అందజేసి అభినం దించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవరపాగ సురేష్ మాట్లాడుతూ గ్రామాలలో యువత చెడు వ్యసనాలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాలుపడకుండా జీవితములో ఉన్నత శిఖరాలకు చేరేందుకు లక్ష్యంతో ముందుకు సాగితే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు మంచి సహచరులను అందిస్తుందని వివరించారు. అనంతరం క్రీడాకారులు సర్పంచ్ దేవరపాక సురేష్ ను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి శంకర్ రెడ్డి, కే .లింగం, కురుమయ్య, రామేశ్వర్ రెడ్డి, వినోద్, సురేష్, నాగమల్లయ్య, పరుశరాముడు తదితరులు ఉన్నారు.

## ఈఋచాలాన్ పై శిక్షణ కార్యక్రమం



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం నందు ట్రెజరీ శాఖ ఆధ్వర్యంలో ఈ చాలన్ పై శిక్షణ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ... ప్రతి కార్యాలయంలో పిఏ ఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లులు కాగిత రూపంలో టీజర్ కి ఇచ్చేవారని ,ఈ చాలన్ వలన అలాంటిది ఏమి లేకుండా ఆన్లైన్ ద్వారా చేయడమే దీని ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. కాగిత రహిత నిర్వహణని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దీనివలన సమయం ,ఖర్చు తగ్గుతుందని ఆధార్ ద్వారా ఆన్లైన్లో లాగిన్ కావడం మేకర్ వివరాలు నమోదు చేసేవారు ,చెక్కర్ పరిశీలించేవారు పరిశీలించి ట్రెజరీకి పంపాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియను ప్రయోగాత్మకంగా లాప్ ట్యాప్ ద్వారా వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరీ అధికారులు ఎంపీడీవో శ్రీపాద ,ఎంపీ ఓ శ్రీరామ్ రెడ్డి ,ఎంఈఓ బాలరాజు, ఆత్మకూరు ,అమరచింత ,మదనాపురం ,మండలాల డిడివో లు , ప్రభుత్వ ఉద్యోగస్తులు,పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి..కేసు నమోదు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** వ్యక్తిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కాకరజాల గ్రామానికి చెందిన గుర్రంపల్లి అనిల్,అతని భార్య జ్యోతిలకు,అదే గ్రామానికి చెందిన దయాదులైన గుర్రంపల్లి రాము,నర్సమ్మ,జ్యోతిలు కట్టెల విషయంలో శుక్రవారం గొడవ జరిగింది.కోపోద్రిక్తులైన రాము,నర్సమ్మ,జ్యోతిలు,అనిల్,జ్యోతిలపై కర్రలతో దాడి దాడి చేశారు.దీంతో అనిల్ తలకు బలమైన రక్త గాయమై చెవిలో నుండి రక్తం రావడం జరిగింది.స్పృహ తప్పి పడిపోయిన అనిల్ ను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది.కాగా దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అనిల్ భార్య జ్యోతి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## పల్సర్ బైక్ కు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**లింగాల, సూర్య న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో ఇంటి ముందర పార్క్ చేసిన పల్సర్ బైక్ ను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో బైక్ పూర్తిగా కాలిపోయి సుమారు 20 వేల రూపాయల మేర నష్టం జరిగినట్లు తెలిపారు. బాధితుడి గువ్వల భీమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, గుర్తు తెలియని వ్యక్తులపై దర్యాప్తు కొనసాగిస్తున్నామని లింగాల ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు.

## పశు సంపదను పెంపొందించడానికి వృషభ రాజుల పోటీలు

### ఆంజనేయ స్వామి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లక్ష్మణరావు

### ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు





**లింగాల, సూర్య న్యూస్:** బండలాగుడు పోటీలకు గ్రామీణ రైతుల నుండి విశేష స్పందన లభించింది. సంక్రాంతి సంబరాలలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కొమిటికుంట గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లక్ష్మణరావు 25 వేల రూపాయల ఆర్థిక సాయంతో నిర్వహించిన జిల్లా స్థాయి సేద్యపు విభాగపు ఎద్దుల పోటీలు ఆకట్టుకున్నాయి. పశువుల బల ప్రదర్శనకు గాను వివిధ ప్రాంతాల నుండి 11 జతల వృషభ రాజులు పోటీపడ్డాయి. ఈ పోటీలను చూడడానికి పెద్ద సంఖ్యలో వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చారు. మైదానంలో ఎద్దుల జతలు చేసిన విన్యాసాలు అందరినీ కనువిందు చేశాయి. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లక్ష్మణరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రాముఖ్యతనిస్తూ పశు సంపదను పెంపొందించడానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టే విధంగా ఈ పోటీలు జరిగాయని, రైతులకు నూతన ఉత్సాహాన్ని కలిగించాయని అన్నారు. రైతుల శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా ఇలాంటి పోటీలు మునుముందు కూడా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు. ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగిన ఈ పోటీల్లో లింగాల కు చెందిన బైకానీ మహేష్ కు చెందిన ఎద్దుల జాత 15 రోజుల 70 ఫీట్ల 8 ఇంచులు బండను లాగి మొదటి బహుమతి 20,116 రూపాయలను గెలుపొందగా దాత జంగి రెడ్డి ప్రకటించారు. అదేవిధంగా గద్దంపల్లి మైబయ్య చెందిన వృషభ రాజులు 14 గ్రాండ్ల 47 ఫీట్ల 4 ఇంచులతో రెండవ స్థానం నిలిచి రు. 12,116 తాత సంకి భగవంతుడు ఇచ్చారు. దాసు పల్లి గ్రామానికి చెందిన కురుపాల రాజు కు చెందిన ఎద్దుల జతలు 12 రౌండ్ల 107 ఫీట్ల 6 ఇంచులు మూడో స్థానం రు. 8,116 దాత మార్యం ప్రణీత్ కుమార్ అందజేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అదేవిధంగా కబడ్డీ వాలీబాల్ ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణరావు, దయానందం, కమలాకర్, గుడి స్వామి,కృష్ణ, శ్రీరాములు, శివకుమార్, సాయికిరణ్, రామస్వామి, వేణుగోపాల్, రాజేష్, రాజు, శ్రీకాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేతి రాళ్ల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం చేతిరాళ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మొదటి బహుమతి 1.నరసింహులు 83 కేజీలు రెండవ బహుమతి హరికృష్ణ 80 కేజీలు, 3. బీరప్ప 78 కేజీలు, 4. హనుమంతు 78 నెవ్వ లు చేతిరాళ్ళు ఎత్తి గ్రామంల్లో శభాష్ అనిపించుకున్నారు. సర్పంచ్ కుమ్మరి లక్ష్మి తిప్పన్న, మాజీ సర్పంచ్ చిన్న రాముడు, పోలీస్ తిమ్మప్ప చేతుల మీదుగా వారికి బహుమతులు అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి
## ఖానాపూరులో ఘనంగా క్రికెట్ పోటీలు



**బిజినపల్లి సూర్య న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ప్రశాంతతను కలిగిస్తాయని ఖానాపూర్ గ్రామస్తులు అన్నారు శుక్రవారం మండలం పరిధిలోని ఖానాపూర్ లో సంక్రాంతి పండగ పురస్కరించుకుని పృథ్వీ సాగర్ స్మారక క్రికెట్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం ఫైనల్ పోటీలో గెలుపొందిన శివాజీ యూత్ జట్టుకు ?6వేల నగదు, ట్రోఫీ, రన్నర్ జట్టు వివేకానంద యూత్ జట్టుకు ?4 వేల నగదు, ట్రోఫీని గ్రామ సర్పంచ్ మట్టైందిరమ్మ వెంకట్రాములు గౌడ్, ఉపసర్పంచ్ రాధాకృష్ణ, నిర్వాహకులు అతినారపు నారాయణ, మండల బాబు అందజేశారు. అలాగే పోటీలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బెస్ట్ బాట్స్ మన్, బెస్ట్ బౌలర్, సిక్స్ లు కోటిన క్రీడాకారులకు ప్రోత్సాహక నగదు బహుమతులు ట్రోపీలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇందిరమ్మ మాట్లాడుతూ గ్రామాలో యువత చెడు వ్యసనాలకు, అసాంఘీక కార్యకలాపాలకు పాలుపడకుండా జీవితములో ఉన్నత శిఖరాలకు చేరేందుకు లక్ష్యంతో ముందుకు సాగితే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు మంచి సహాచారులను అందిస్తుందని వివరించారు. చదుల్వులో, ఆటలో నైపుణ్యం కనబర్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గ్రామానికి, తల్లిదండ్రలకు మంచి పేరు తీసుకరావాలని యువకులను కోరారు. క్రీడా పోటీలు విజయవంతం చేసేందుకు సహకారం అందుంచిన మాజీ సర్పంచ్ తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ రఘుమారెడ్డి, జాకీర్ హుస్సేన్, బంగారయ్య, మట్ట బాలస్వామి గౌడ్, నట్టల బాలస్వామి, పరమేశ్వర్, ఎండి సలాం, మస్నూరి రాజు, యార శివ ప్రసాద్, ఆంజనేయులు, నవీన్ రెడ్డి, మధుబాబు, సూర్య సురేష్, చిన్నయ్య, శేఖర్, శరమంద, రవి సాగర్ తదితరులు ఉన్నారు.

## నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని అన్నారం గ్రామంలో గురువారం నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. దీంతోపాటు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అనంతరం పోతారెడ్డిపల్లి గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గోవర్ధన్ రెడ్డి అలివేల మాజీ సర్పంచ్ శంకర్ యాదవ్ నారాయణరెడ్డి రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాస్తవాలను అక్షర రూపంలో వెలికి తీసే పత్రిక "సూర్య"
## బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి



**కోడేరు, సూర్య న్యూస్:** వాస్తవాలను అక్షర రూపంలో వెలికి తీసే పత్రిక సూర్య దినపత్రిక అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నారు. సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్లను ఆయన వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ కథనాలు రాస్తూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్నదని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా, బడుగు, బలహీన వర్గాలను ఆలోచింపచేసేలా వార్త కథనాలను రాస్తూ ప్రజల పక్షాన నిలబడి సమస్యలు వెలికి తీసే ప్రజా గొంతుక సూర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాసయ్య, వార్డు మెంబర్ కన్నయ్య, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, మధుసూదన్ రెడ్డి, ఆర్. కే .సహాయనిధి రామకృష్ణ, యాప చెట్టు లాలు, నరేష్, రామ్ లక్ష్మణ్, ఆనందు, మల్లికార్జున్ ఆంజనేయులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం.

### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. 20 లక్షలతో వడ్డెర బస్తీలో బస్తి దవఖానకు శంకుస్థాపన చేశారు, అదేవిధంగా పాలమూరు చౌరస్తాలో 50 లక్షలతో సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు, ప్రభుత్వ కళాశాలలో కోటి 50 లక్షలతో డిజిటల్ లైబ్రరీ కి శంకుస్థాపన చేశారు, అదేవిధంగా ఎనిమిదో వార్డులో 20 లక్షలతో బస్తి దవఖానకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కల్వకుర్తి నియోజవర్గంలో దాదాపు 1100 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, రానున్న రోజుల్లో రూపురేఖలే మారుతాయన్నారు, రాష్ట్రం అప్పుల్లో ఉన్న అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు, మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రానున్న మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్, టీపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్, కమిషనర్ మహమ్మద్ షేక్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, నాయకులు సంజీవ్ యాదవ్, ఎజాస్, రమ కాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సంతు యాదవ్, పాండురంగారెడ్డి, గణేష్, బాలు నాయక్, చిన్న, రాహుల్, ఆరిఫ్, బాల్ రెడ్డి, రేష్మ బేగం, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు ఉన్నారు.

## రాయల గండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.





**పదర. సూర్య న్యూస్ :** పదర మండల పరిధిలోని రాయల గండి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో శుక్రవారం నాడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తో పాటు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. ఎమ్మెల్సీ శంకర్ నాయక్. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. అంతకంటే ముందు ఎమ్మెల్యేలను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని త్వరలో జరగబోయే జాతర బ్రహ్మోత్సవాలకు ప్రజలందరూ భాగస్వాములై జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ సర్పంచ్ కోటయ్య. నాయకులు కుంద మల్లికార్జున్. కుంద ఆంజనేయులు. అనిల్. అంతటి మల్లేష్. రాంబాబు. మనోహర్. ఆనంద్. ఆలయ అర్చకులు మోహన్. తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు .కార్యకర్తలు. అభిమానులు ఉన్నారు.

## పోల్కంపల్లి గ్రామంలో ముగ్గులపోటీ



**వంగూరు సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో గురువారం మకర సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంకు నారమ్మ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున గ్రామం లోని మహిళలు యువతులు చిన్నారులు ఆసక్తిగా పాల్గొన్నారు.ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కానుకగా చీరలను అంకు సురేందర్ స్పాన్సర్ చేయగా టిఫిన్ బాక్స్ లను ఉప సర్పంచ్ మీసాలఅరుణపరశురాములు సయ్యద్ నిజాముద్దీన్ మీసాల శివ స్పాన్సర్ చేయడం జరిగింది. ముగ్గుల పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులనుఅందజేయడం జరిగింది. మొదటి విజేత అనిశెట్టి మానసకు భోజరాజు శ్రీనివాసులు రెండవ విజేత అనిశెట్టి శ్రీజకు జూపల్లి చిన్న జంగయ్య మూడవ విజేత గడ్డం భానుమతికి కడారి మల్లయ్య నగదు బహుమతులను స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్మురాజు అంకు రాములు జూపల్లి మల్లయ్య గ్రామ ప్రజాసంఘాల నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## నేడు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటాం..

### బిజెపి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు గోవింద నాయక్.



**కోయిలకొండ సూర్య న్యూస్:** జిల్లాలో శనివారం జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటామని బిజెపి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు గోవింద్ నాయక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబ్నగర్ కార్పొరేషన్ రిజర్వేషన్ లో గిరిజన లంబాడీలకు అన్యాయం జరిగిందని ఆయన తెలియజేశారు. రిజర్వేషన్ గిరిజన లంబాడీ జాతికి 1 రిజర్వేషన్ ఇవ్వడం సమాజం కాదని ఆయన మండిపడ్డారు. రిజర్వేషన్ లో గిరిజనులకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు చేస్తామని ఆయన డిమాండ్ చేశారు . జిల్లాలో ఉన్న గిరిజన నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757